

తెలుగుదేశం పార్టీ
రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం
తేది : 19.11.2022
తెలుగుదేశం పిలుస్తోంది.. రా ! కదలి రా !!



# తెలుగుదేశం

## రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

**19 నవంబర్ 2022 - అమరావతి**

## అజెండా


1. సంస్థాగత నిర్మాణం – పార్టీ బలోపేతానికి చర్యలు ............................ 6

ఎ) ఓటర్ వెరిఫికేషన్ – BLAs నియామకం – జియోటాగింగ్

బి) నియోజకవర్గంలో పార్టీ ఆఫీసుల ఏర్పాటు

సి) MLC ఎన్నికలు – గెలుపుకు కృషి

డి) లీగల్ సెల్ న్యాయ పోరాటం – కమిటీల ఏర్పాటు

ఈ) కమిటీల్లో ఖాళీల భర్తీ

ఎఫ్) సభ్యత్వ నమోదు

జి) కార్యకర్తల సంక్షేమం

హెచ్) వర్చువల్ పాలిటిక్స్ – సోషల్ మీడియా & ఆర్‌టియస్ కమ్యూనికేషన్

ఐ) చైతన్యరథం – నియోజకవర్గ గ్రూపులన్నింటిలో షేర్ చేయుట

2. బాదుడే బాదుడు ........................................................ 9

ఎ) నిత్యావసర సరుకుల ధరల రెట్టింపు

బి) రెట్టింపైన విద్యుత్ భారాలు

సి) పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ

డి) మద్యం ధరలు మూడు రెట్లు పెంచి మూడున్నరేళ్లలో రూ.31 వేల కోట్లు లూటీ

ఈ) ప్రజలపై పన్నుల భాదుడు

ఎఫ్) 42 నెలల జగన్ రెడ్డి పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.4లక్షల భారం

జి) ధరల నియంత్రణ శూన్యం

3. ఎన్‌టిఆర్ స్ఫూర్తి - చంద్రన్న భరోసా ........................................ 14

4. సంపద పెంచి ఎక్కువ సంక్షేమం ఇచ్చింది టీడీపీనే ............................ 15

ఎ) రాష్ట్రంలో సంక్షేమం ప్రారంభమైందే ఎన్టీఆర్‌తో...

బి) చంద్రన్న పాలనలో విస్తరించిన సాధికార సంక్షేమం

సి) వంద టీడీపీ సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి

డి) నవరత్నాలు కాదు... నవ మోసాలు

ఈ) సంపద సృష్టించి సంక్షేమం పెంచుతుంది తెలుగుదేశం

5. రూ.34 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లింపు........................ 23

6. జగన్‌రెడ్డి కుటుంబ మద్యం దోపిడీ రూ.31 వేల కోట్లు ........................ 24

7. స్థానిక సంస్థల నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్ళింపు .................. 28

8. మూడుముక్కలాటతో ప్రాంతీయ, కులచిచ్చు కుట్రలు - డైవర్షన్ పాలిటిక్స్ .. 29

9. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, రెడ్ శాండల్ కుంభకోణాలు ..................... 31

ఎ) సరస్వతీ పవర్ కుంభకోణం - భారతీ రెడ్డి

బి) బమిడకలొద్దిలో లాటరైట్ పేరుతో రూ.15వేలకోట్ల బాక్సైట్ దోపిడీ - చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి

సి) రూ.7 వేల కోట్ల రేషన్ బియ్యం కుంభకోణం - ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి

డి) డాటెడ్ ల్యాండ్ కుంభకోణాలు

ఈ) భారతీ సిమెంటు కోసం ధరల పెంపు - సిమెంటు కుంభకోణం

ఎఫ్) నీలి మీడియాకు వందల కోట్ల ప్రభుత్వ నిధులు తరలింపు.

జి) సాక్షి పాలెగాళ్లకు.. రాష్ట్ర సంపద దోచిపెడుతున్నారు

హెచ్) ఓబులాపురం మైనింగ్

ఐ) లేపాక్షి - మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు

జె) వాన్‌పిక్‌ను కొట్టేసేందుకు ఏ1, ఏ2 కుట్ర

కె) ఎర్ర చందనం మాఫియా - పెద్దిరెడ్డి గ్యాంగ్

ఎల్) బీచ్ శాండ్ - మోనోజైట్ - ఇసుక కుంభకోణాలు

ఎం) గంజాయి-డ్రగ్స్ కుంభకోణాలు

**10. ప్రశ్నిస్తే దాడులు - అక్రమ కేసులు - న్యాయ పోరాటం......................40**

**11. లూటీ కోసం అప్పులు - మౌలిక రంగాల విధ్వంసం .........................45**

ఎ) అమరావతి విధ్వంసం

బి) పోలవరం - నదుల అనుసంధానం విఘాతం

సి) గుంతలమయమైన రోడ్లు

డి) పరిశ్రమలు - పారిశ్రామికవాడలపై నిర్బంధాలు - పొరుగు రాష్ట్రాలకు పెట్టుబడులు

ఈ) సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్ళింపు

ఎఫ్) జాబ్‌లెస్ క్యాలెండర్

జి) ఉద్యోగులు, కార్మికులపై దాడులు

హెచ్) స్కూళ్ల విలీనం - విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

ఐ) అంపశయ్యపై ప్రజారోగ్యం

జె) వరద సహాయంలో వైఫల్యం - రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు - అందని గిట్టుబాటు ధరలు - రైతు రుణభారంలో ఏపీ నంబర్ 1

**12. బెస్ట్ ప్రాక్టీసెస్............................................................54**

# 1. సంస్థాగత నిర్మాణం - పార్టీ బలోపేతానికి చర్యలు

## ఎ) ఓటర్ వెరిఫికేషన్ - BLAs నియామకం

- వైసీపీ ప్రజా విశ్వాసం కోల్పోతుంది. దొంగ ఓట్లు, దొంగ ఓటర్ ఐడిలపై కూడా ఆధారపడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో నకిలీ ఓట్లు దాదాపు 10,000 నుండి 15,000 వరకు ఉన్నాయి. చనిపోయిన, తొలగించని ఓట్లు 5 వేలకు పైగా ఉన్నాయి. అలాగే కొన్ని నియోజకవర్గాలల్లో మన పార్టీ అనుకూల ఓట్లు సుమారు 5 వేల వరకు ఓటర్ల జాబితాలో లేవు. కావున నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఓటర్ వెరిఫిషన్ ఫేజ్-2 ప్రక్రియను డిసెంబర్ 8వ తేదీలోగా పూర్తి చేయాలి.
- అన్ని నియోజకవర్గాలలో బి.ఎల్.ఏలను 97 నియోజకవర్గాలలో 100% నియమించుకున్నాం. వీరి ద్వారా గుర్తించిన చనిపోయిన, ఫేక్, డ్యూప్లికేట్ ఓట్లు తొలగించుటకు ఫాం -7 వ్రాసి ఇవ్వాలి. బి.ఎల్.ఏల ద్వారా గుర్తించిన కొత్త ఓట్లను ఫాం-6 ద్వారా చేర్పించాలి. ప్రతి నియోజకవర్గంలో బూత్‌ల వారీగా చేర్పులు, తొలగింపులకు సంబంధించిన రికార్డును మెయింటెన్ చేయాలి.

## బి) నియోజకవర్గంలో పార్టీ ఆఫీసుల ఏర్పాటు

- అన్ని నియోజకవర్గాలలోనూ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకోసం కేంద్ర పార్టీ పంపించిన విధంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయాలలో కార్యకలాపాల నిర్వహణకు అనుగుణంగా కార్యాలయాలు ఉండాలి.

## సి) MLC ఎన్నికలు - గెలుపుకు కృషి

- ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు సెంట్రల్ కార్యాలయంలో వార్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.
- ఎమ్మెల్సీ ఎన్నికలు కోసం ప్రతి పార్లమెంట్‌కి ఒక కమిటీని నియమించాలి. ప్రతి నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కమిటీ ని 10 మంది ముఖ్య నాయకులతో నియమించాలి. ఈ కమిటీ ప్రతి ఓటర్‌ని కలిసి ప్రచారం చేసే భాద్యత తీసుకోవాలి.

- ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ నవంబర్ 7 తేదీతో పూర్తి అయింది. ఈ నెల 23వ తేదీ వరకు ఓటర్ వెరిఫికేషన్ జరుగుతుంది. నవంబర్ 23న ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్‌ని విడుదల చేస్తారు. ఈ లోగా ప్రతి మండలంలో అప్లై చేసిన పట్టభద్రుల ఓట్లను అధ్యయనం చేసి, తక్కువగా ఓట్లు నమోదైన మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- పట్టభద్రుల ఓట్లుకి అర్హత కలిగి ఉండి కూడా ఎవరైనా నమోదు చేసుకోకుండా ఉంటే వారి అప్లికేషన్ లను నవంబర్ 23వ తేదీ వరకూ సేకరించుకుని, నవెంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వరకు ఓటర్ల నమోదు చేయించాలి.

## డి) కమిటీల్లో ఖాళీల భర్తీ

- 98.32 % గ్రామ / వార్డు కమిటీలను, 93.02% మండలం / డివిజన్ పార్టీ కమిటీలను నియమించడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో ఎక్కడైనా అనుబంధ కమిటీలు పెండింగ్ ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలి.
- 96% క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, 94.74% యూనిట్ ఇన్‌చార్జ్‌లను నియమించడం జరిగింది. 92.35% బూత్ ఇన్‌చార్జ్‌లను నియమించడం జరిగింది. సెక్షన్ నియామకాలు పూర్తి చేయడానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు చొరవ తీసుకోవాలి.

## ఈ) సభ్యత్వ నమోదు

- 21-04-2022 నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అయింది. ఇప్పటి వరకు 20 లక్షల సభ్యత్వాలు నమోదు అయ్యాయి. ఇంకా వేగం పెంచాలి. ఇంఛార్జులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటేనే అధిక సభ్యత్వాలు నమోదు అయ్యే అవకాశం ఉంటుంది.

## ఎఫ్) కార్యకర్తల సంక్షేమం:-

- ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేశాం. రూ. 2లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాం. రూ. 100 కోట్లను కార్యకర్తలకు ఖర్చు పెట్టిన చరిత్ర ఏ పార్టీకీ లేదు.
- కార్యకర్తల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని న్యూట్రిఫుల్ యాప్ తీసుకురావడం జరిగింది. అందరూ న్యూట్రిఫుల్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి. ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం, వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై సూచనలను న్యూట్రిఫుల్ యాప్ అందిస్తుంది. ఇందులో మీరు తీసుకునే ఆహారం వివరాలు పొందుపరిస్తే ఆరోగ్యానికి తగ్గట్టుగా ఏం తినాలో వైద్యులు సలహాలు ఇస్తారు. కార్యకర్తలను మన పార్టీ ఎలా కాపాడుకుంటుందో మనం చేసే కార్యక్రమాలే తార్కాణం. న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు 8881110468కి వాట్సప్ చేయగలరు. ఇప్పటి వరకు 13 వేల మంది న్యూట్రిఫుల్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని సద్వినియోగం చేసుకుంటున్నారు.

## జి) వర్చువల్ పాలిటిక్స్ - సోషల్ మీడియా & ఆర్‌టియస్ కమ్యూనికేషన్

- తెదేపా జాతీయ అధ్యక్షులు వారి ఆదేశాలు అనుసరించి జూన్ 2022 నుంచి RTS వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చెయ్యటం జరిగింది.
- మొదటి దశ లో 5 జోనల్ గ్రూప్ లు, 25 పార్లమెంట్ గ్రూప్ లు, 175 అసెంబ్లీ వాట్స్ అప్ గ్రూప్ లు మొత్తంగా 205 వాట్స్ అప్ గ్రూప్ లు ఏర్పాటు చెయ్యటం జరిగింది.
- మొత్తం 205 వాట్స్ అప్ గ్రూప్ లలో జాతీయ అధ్యక్షులు వారు ఉండి నియోజకవర్గ ఇంచార్జిలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.
- **Real Time Strategy (RTS)-** ఈ గ్రూపు ద్వారా నిర్దేశించబడిన పరిధిలో చోటు చేసుకుంటున్న పార్టీ పరిస్థితులు, స్థానిక సమస్యలు, పార్టీ శ్రేణులపై దాడులు, పార్టీ సభ్యత్వ నమోదు, క్లస్టర్, యూనిట్, గ్రామ, మండల కమిటీల నియామకం, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పంపిస్తున్నాం. ఈ గ్రూపును జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా మోనిటరింగ్ చేస్తున్నారు.
- ఈ గ్రూపును కూడా పరిస్థితులకు అనుగుణంగా వినియోగిస్తాం. పార్టీ తరపున ఏవైనా కార్యక్రమాలు, ఉద్రిక్త పరిస్థితులు, ఇతరత్రా ఏవైనా చోటు చేసుకున్నప్పుడు తక్షణమే అప్రమత్తం చేయాల్సివచ్చినప్పుడు ఈ గ్రూపు ద్వారా సమాచారం ఇచ్చి క్యాడర్ ను అప్రమత్తం చేస్తున్నాం.

ఉదా: ఆర్టీఎస్ గ్రూపులను మనం ముందుగా ఏర్పాటు చేయడం ద్వారా నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడుగారు, ఆయన కుమారుడు మరియు పార్టీ నేతలు, కార్యకర్తలను సీఐడీ అధికారులు అరెస్ట్ చేసి తీసుకువెళ్ళడంతో వెంటనే నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేయడం ద్వారా ప్రభుత్వ దుర్మార్గాన్ని అడ్డుకున్నాం

## హెచ్) చైతన్యరథం - నియోజకవర్గ గ్రూపులన్నింటిలో షేర్ చేయుట

- ప్రతి రోజు ఉదయం పార్టీ నాలెడ్జి సెంటర్ నుంచి వచ్చే చైతన్యరథం ఈ–పేపర్‌ను అన్ని ఆర్టీఎస్ గ్రూపులతో పాటు నియోజకవర్గ, పార్లమెంట్ గ్రూపులలో కూడా షేర్ చేయడం జరుగుతుంది. నీలి మీడియా సాక్షి అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలంటే చైతన్యరథం ఈ–పేపర్‌ను వార్డు, గ్రామ, మండల, నియోజకవర్గ గ్రూపులలో షేర్ చేయాలి. అనుబంధ సంఘాల గ్రూపులలోను షేర్ చేయాలి. కోటి మందికి చేర్చాలనేది జాతీయ అధ్యక్షుల వారి ఆదేశం – ఇప్పటికి 50 లక్షల మందికి చైతన్యరథం సర్క్యులేట్ అవుతున్నది.

# ౨. బాదుడే బాదుడు

## ఎ) నిత్యావసర సరుకుల ధరల రెట్టింపు

- జగన్ రెడ్డి పాలనలో మన రాష్ట్ర ప్రజల ఆదాయం తగ్గి, ఖర్చులు పెరిగిపోయాయి
- నిత్యావసర వస్తువుల ధరలు మూడున్నరేళ్ల క్రితంతో పోలిస్తే రెట్టింపు అయ్యాయి.
- చంద్రన్న పాలనలో సంతోషంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో పండుగ కానుకలు అందించగా.. జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి.. పండుగలు చేసుకోవాలంటే కూడా భయపడే పరిస్థితి కల్పించారు.
- ఆకలి నిర్మూలనే లక్ష్యంగా ప్రారంభించిన రేషన్ వ్యవస్థలోనూ, పేదలు తినే రేషన్ బియ్యంలోనూ అధికార పార్టీ నాయకులు అక్రమాలకు తెరలేపారు. పేదోడి బియ్యాన్ని అడ్డదారుల్లో. విదేశాలకు తరలించి రూ. 7వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు.

### ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసర వస్తువుల ధరలు

| వస్తువు | 2018-19 చంద్రన్న హయాంలో | 2022-23 జగన్ పాలనలో |
|---|---|---|
| సన్ ఫ్లవర్ నూనె | 86 | 165 |
| వేరుశనగ నూనె | 106 | 179 |
| కందిపప్పు | 74 | 146 |
| పెసర పప్పు | 75 | 150 |
| వేరుశనగ పప్పు | 80 | 160 |
| చింతపండు | 122 | 310 |

## బి) రెట్టింపైన విద్యుత్ భారాలు

| | |
|---|---|
| ♦ 42 నెలల్లో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపు భారం | రూ. 19,500 కోట్లు |
| పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు | రూ. 26,261 కోట్లు |
| **మొత్తం భారం** | **రూ. 45,761 కోట్లు** |

- 2019 మే నాటికి విద్యుత్ ఛార్జీలతో పోల్చితే వైసీపీ ప్రభుత్వం వినియోగదారులపై మూడు రెట్లు భారాలు పెంచింది.
- రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలు వాడుకున్నందుకు, విద్యుత్ సబ్సిడీలపై డిస్కంలకు కట్టాల్సిన రూ.25,257 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించడం లేదు. అందువల్ల డిస్కంలు రూ.38,836 కోట్ల అప్పుల పాలయ్యాయి.
- ఇన్ని భారాలు మోపిన జగన్ రెడ్డి ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. పైగా కరెంటు కోతలు పెట్టారు.
- ప్రజలపై ఎటువంటి భారాలు మోపకుండానే చందన్న ప్రభుత్వం ఐదేళ్లలో 10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసింది. కరెంటు కోతలు నివారించింది – మోటార్లకు మీటర్లు పెట్టలేదు.

## సి) పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ

- పెట్రోల్‌పై వ్యాట్ 31.50% నుండి 35.20%కి పెంచారు, డెవలప్ మెంట్ సెస్ పేరుతో రూ.4, రోడ్ సెస్ పేరుతో రూపాయి వసూల్ చేస్తున్నారు.

  **(35.20%+Vat Rs.4+Rs.1)**
- డీజిల్‌పై వ్యాట్ 22.25% నుండి 27%కి పెంచారు. డెవలప్‌మెంట్ సెస్ పేరుతో రూ.4, రోడ్ సెస్ పేరుతో రూపాయి వసూల్ చేస్తున్నారు.

  **(27%+Vat Rs.4+Rs.1)**
- రోడ్ సెస్ వసూల్ చేస్తున్నా ఏ రోడ్డుపై కూడా తట్ట మట్టి వేయలేదు.
- ఎక్సైజ్ డ్యూటీ(రూ.7) తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోగా, దేశంలోని 23 రాష్ట్రాలు వ్యాట్ తగ్గించడంతో పెట్రోల్ డీజిల్ ధరలు ధరలు తగ్గించాయి. ఏపీలో మాత్రం రూపాయి కూడా తగ్గించలేదు.
- రాష్ట్ర వ్యాప్తంగా పొగ రహిత వంటగదులే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని 1999లో ప్రారంభించారు. 2014–19 మధ్య కాలంలో దీపం పథకం కింద 61 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి 2017 నాటికి పొగ రహిత రాష్ట్రంగా ఏపీని ప్రకటించారు.

- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్ పై ఉండే వ్యాట్ ను 14.5శాతం నుండి 24.5 శాతానికి పెంచి గ్యాస్ పై వంట అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించారు.

### పెట్రోల్-డీజిల్ ధరలు - Ap Vs Other States (16.11.2022)

| రాష్ట్రం | పెట్రోల్ | డీజిల్ |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ (విజయవాడ) | రూ.112.11 | రూ.99.83 |
| కర్ణాటక (బెంగళూరు) | రూ.101.94 | రూ.87.89 |
| ఒడిశా (భువనేశ్వర్) | రూ.103.19 | రూ.94.31 |
| తమిళనాడు (చెన్నై) | రూ.102.63 | రూ.94.24 |
| కేరళ (త్రివేండ్రం) | రూ.107.40 | రూ.96.23 |
| మహారాష్ట్ర (ముంబై) | రూ.106.31 | రూ.94.27 |
| ఢిల్లీ | రూ.96.72 | రూ.89.62 |

### డి) మద్యం ధరలు మూడు రెట్లు పెంచి మూడున్నరేళ్లలో రూ.31 వేల కోట్లు లూటీ

- నాడు మద్యపాన నిషేదం అన్న జగన్ రెడ్డి నేడు అక్రమ సంపాదన కోసం తన బినామీల చేత కల్తీ మద్యం తయారు చేయించి ప్రజల ధనాన్ని, ప్రజల ప్రాణాల్ని హరిస్తున్నారు. నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నారు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం విక్రయించే కల్తీ మద్యం త్రాగి మూడున్నరేళ్లలో 86 మంది చనిపోయారు.
- మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ కి అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు వెళ్లాల్సిన ఆదాయాన్ని కూడా తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్లిస్తున్నారు. గన్నవరం, బేగంపేట విమానాశ్రయాల నుండి చార్టర్డ్ విమానాల ద్వారా వేల కోట్లు తరలిస్తున్నారు.
- మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి మూడేళ్లలో రూ.33 వేల కోట్లు అప్పులు తెచ్చి మద్యపాన నిషేదం హామీపై జగన్ రెడ్డి మాటతప్పి మడమ తిప్పారు.
- పిచ్చి మద్యం తాగి మతి తప్పినవారు రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు చేస్తున్నారు. నేరాలు, గృహ హింస, యాక్సిడెంట్లు పెరిగినట్లు NCRB నివేదిక చెబుతోంది.

## ఈ) ప్రజలపై పన్నుల భాదుడు

| వస్తువు | పెంపు | ప్రజలపై భారం |
|---|---|---|
| మద్యం | మూడున్నరేళ్లలో మద్యం అమ్మకాలు | రూ.లక్ష కోట్లు |
| | రూ.10వేలు కూడా పలకని షాపుకు రూ.80–లక్ష అద్దె | రూ.671 కోట్లు |
| విద్యుత్ | విద్యుత్ ఛార్జీల పెంపు + తెచ్చిన అప్పులు | రూ.45,761 కోట్లు |
| ఇసుక | నాడు ఉచితంగా ఉండే ఇసుక నేడు ట్రక్కు రూ.లక్ష చేశారు | రూ.10 వేల కోట్లు |
| సిమెంట్ | భారతి సిమెంట్ బస్తా 2018లో రూ.245 కాగా 2022 జనవరిలో రూ.350. బస్తాపైన రూ.105 పెంచారు. | రూ.12,000 కోట్లు |
| ఆస్తి పన్ను పెంపు | ఆస్తి వాస్తవ విలువ ఆధారంగా 15% పెంపు | రూ.8000 కోట్లు |
| పెట్రోల్, డీజిల్ | పెట్రోల్ 31.5% వ్యాట్+రూ.4+రూ.1, | రూ.1000 కోట్లు |
| | డీజిల్ 22.25%+రూ.4+రూ.1 | |
| పరిశ్రమలకు ఎనర్జీ డ్యూటీ | 6 పైసల నుండి రూపాయికి పెంపు | రూ.3,000 కోట్లు |
| యూజర్ ఛార్జీల పెంపు | మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, నీటి పన్ను ఏటా 5% పెంపు | రూ.2,400 కోట్లు |
| చెత్త పన్ను | ఇళ్లు రూ.120, రెస్టారెంట్లురూ.1000, షాపింగ్ మాల్స్, లాడ్జీ –రూ.2000, ఫంక్షన్ హాల్స్ –రూ.15వేలు | రూ.750 కోట్లు |
| రేషన్ | కిందిపప్పుపై రూ.27, పంచదారపై రూ.10 పెంపు. | రూ.747 కోట్లు |
| ఆర్టీసీ ఛార్జీల పెంపు | ఎక్స్ ప్రెస్, ఆపై సర్వీసులపై కి.మీకు రూ.0.10 పెంపు | రూ.675 కోట్లు |
| ఆర్టీసీలో డీజిల్ సెస్ పెంపు | పల్లెవెలుగు రూ.2, ఎక్స్ ప్రెస్–5, ఏసీ–10 | రూ.720 కోట్లు |
| భూముల ధరలు | సగటున 10–30%, విజయవాడ–గుంటూరు10%, విశాఖపట్నం 25%, అనంతపురం 30% పెంపు | రూ.800 కోట్లు |
| వాహనాలపై పన్నులు | రిజిస్ట్రేషన్ ఛార్జీలు 9 % పెంపు | రూ.400 కోట్లు |
| | లైఫ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్ పెంపు | రూ.410 కోట్లు |
| నేచురల్ గ్యాస్ | 14.5%నుండి 24.5% చేశారు.(10% పెంపు) | రూ.200 కోట్లు |
| వృత్తి పన్ను | రూ.1,250 నుండి రూ.2500కు | రూ.161 కోట్లు |
| | అక్రిడేటెడ్ జర్నలిస్టుకు రూ.2400 | |
| పోల్ ట్యాక్స్ | కరెంటు స్తంభాలు వాడుకుంటున్న కేబుల్ ఆపరేటర్లు(మండల కేంద్రం, మున్సిపాలిటీల్లో రూ.75, కార్పొరేషన్, జిల్లా కేంద్రంలో రూ.100) | |

### ఎఫ్) 42 నెలల జగన్ రెడ్డి పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.4లక్షల భారం

- ధరలు, పన్నులు పెంపుతో ఒక్కో కుటుంబంపై సగటున నెలకు రూ. 9-10వేల చొప్పున అధనపు భారం పడింది - సంవత్సరానికి రూ. 1.08 లక్షల చొప్పున 40 నెలల్లో రూ. 4 లక్షల వరకు భారం. జగన్ రెడ్డి ఇచ్చింది గోరంత.. దోపిడీ కొండంత.

### జి) ధరల నియంత్రణ శూన్యం

- తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉల్లిపాయల ధర కిలో రూ. 100కు చేరితే ప్రభుత్వమే భారం భరిస్తూ రేషన్ షాపుల ద్వారా కిలో రూ. 10కి విక్రయించడం జరిగింది. నేడు అటువంటి చర్యలు శూన్యం.
- రూ. 3 వేల కోట్లతో ధరల నియంత్రణ నిధి ఏర్పాటు హామీ అమలుకు నోచుకోలేదు. ఫలితంగా ధరల నియంత్రించే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ప్రజల నెత్తిన భారం మోపుతున్నారు.

# 3. ఎన్‌టిఆర్ స్ఫూర్తి - చంద్రన్న భరోసా

- అనకాపల్లి, అన్నమయ్య, ఎన్.టి.ఆర్, కర్నూలు జిల్లాలలో జరిగిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. ప్రజా స్పందన పెద్ద ఎత్తున వస్తున్నది. మిగిలిన జిల్లాలలో కూడా పూర్తి చేయాలి.

## "ఎన్టీఆర్ స్ఫూర్తి - చంద్రన్న భరోసా" కార్యక్రమంను నిర్వహించే విధి విధానాలు

- ముందుగానే సభా ఏర్పాట్లు, జన సమీకరణ, కల్చరల్, ఫుడ్, వాలంటీర్, ఫోటో ఎగ్జిబిషన్, బ్లడ్ క్యాంప్, ఐటీడీపీ, లీగల్ సెల్, న్యూట్రిఫుల్ యాప్ వంటి వాటికి కమిటీలను నియమించి వాట్సాప్ గ్రూపులను క్రియేట్ చేసుకోవాలి. ఆ కమిటీల పని పూర్తి అయ్యే వరకు కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పనితీరును ఆ గ్రూపుల్లో చర్చించుకోవాలి.
- మొదటి రోజు బహిరంగ సభకు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల నుండి లక్షా 60 వేల మంది వచ్చే విధంగా జనసమీకరణ చేయాలి. ముఖ్యంగా బహిరంగ సభ జరిగే నియోజకవర్గం నుండి 40 వేలకు తగ్గకుండా జనాలు వచ్చే విధంగా చూడాలి.
- రెండో రోజు ఫోటో గ్యాలరీ, బ్లడ్ డొనేషన్ , లీగల్ సెల్, ఐ-టిడిపి, కార్యకర్తల సంక్షేమం/ న్యూట్రిఫుల్ యాప్, మోసకారి సంక్షేమం వంటి విభాగాలకు రివ్యూలు జరిగే ప్రాంతంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలి.
- 7 నియోజకవర్గాల సమీక్షలు కోసం సుమారు 700 మంది పట్టే విధంగా మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవాలి.

# 4. సంపద పెంచి ఎక్కువ సంక్షేమం ఇచ్చింది టీడీపీనే

- చంద్రన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి విభజన సమస్యలు వేధించినప్పటికీ పన్నులు, ఛార్జీలు పెంచకుండానే మూడేళ్లలోనే రూ.2లక్షల కోట్లు సంక్షేమం కోసం ఖర్చు చేసింది. జగన్ రెడ్డి పన్నులు, ఛార్జీలు భారీగా పెంచి కూడా సంక్షేమానికి ఇచ్చింది రూ.1.50 లక్షల కోట్లు మాత్రమే.
- మూడున్నర సంవత్సరాల్లో 5 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. సంక్షేమానికి ఇచ్చిన రూ.1.50 లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.3.5 లక్షల కోట్లు ఏమయ్యాయి? జగన్ రెడ్డి ముఠా దోపిడీకి బలయ్యాయి. నవరత్నాలు నవమోసాలు అయ్యాయి. ఇచ్చింది గోరంత.. దోపిడీ కొండంత అయింది.
- తెచ్చిన అప్పులు, పెంచిన ఛార్జీల్లో వచ్చిన లక్షల కోట్లు లూటీ చేసి ఇప్పుడు సంక్షేమ పథకాల్లో కోతలు పెడుతున్నాడు. ఈ మోసాన్ని కప్పిపెట్టుకోవడానిక ప్రాంతీయ, కుల చిచ్చుకు కుట్రలు చేస్తున్నారు.
- తమ నేరాన్ని ఎదుటివారికి అంటగట్టే అబద్దాల ప్రచారాలు చేస్తున్నారు. చంద్రన్న ప్రభుత్వం జగన్ రెడ్డి కన్నా మెరుగైన సంక్షేమాన్ని ఇచ్చింది. ఇవ్వబోతోంది.

**నవరత్నాలు నవమోసాలయ్యాయి:**

1. అమ్మఒడి పేరుతో రూ.13వేలు ఇచ్చి, నాన్న బుడ్డీలో రూ.72వేలు కొట్టేస్తూ మోసానికి తెరలేపారు.
2. చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్ మెంటు ఇస్తే.. జగన్ రెడ్డి కోత కోసి కేవలం 11 లక్షల మందికే ఇచ్చి మోసగించారు.
3. రైతు భరోసాను రైతు దగాగా మార్చారు. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతూ పొందే లక్ష రూపాయల లబ్దిని రద్దు చేసి రైతు భరోసాను రూ.7500కి కుదించారు.
4. ఆసరా పేరుతో మహిళా సంఘాలకు టోకరావేశారు. డ్వాక్రా రుణాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తక్కువ లబ్ది చేకూర్చారు. జగన్ రెడ్డి దగా విధానంతో 25శాతం మందికే లబ్ది. పసుపు కుంకుమ, రుణమాఫీ ద్వారా చంద్రన్న పాలనలో డ్వాక్రా మహిళలకు రూ.27,414 కోట్ల లబ్ది చేకూరింది. జగన్ రెడ్డి ఆసరాతో ఇస్తున్నది కేవలం రూ.12,750 కోట్లు మాత్రమే.
5. రూ.3వేల పెన్షన్ హామీపై మోసం చేశారు. చంద్రన్న ప్రభుత్వం వచ్చి ఉంటే ప్రారంభం నుండే రూ.3వేల చొప్పున పెన్షన్ వచ్చి ఉండేది. ఇప్పుడు పొందుతున్న పెన్షన్

రూ.2,500లలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చింది రూ.1875 కాగా, జగన్ రెడ్డి, ఆయన తండ్రి ఇచ్చింది రూ.625 మాత్రమే.

6. ఆరోగ్యశ్రీని జగన్ రెడ్డి అనారోగ్యశ్రీగా మార్చారు. 800కి పైగా నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ.450 కోట్లు బకాయిలు పెట్టారు. దీంతో ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కార్డుదారులను చేర్చుకోవడం లేదు. అంబులెన్సులు అక్కరకు రాని చుట్టాలయ్యాయి.

7. మద్య నిషేధం హామీపై మాట తప్పి మోసం చేశారు. భవిష్యత్ మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.33 వేల కోట్ల అప్పు తెచ్చారు. నాసిరకమైన మద్యం పోస్తూ 5వేల మంది ప్రాణాలు తీశారు. మహిళల మాంగల్యాలు తెంచారు. యువతను నిర్వీర్యం చేశారు. పిచ్చి మద్యం తాగి మతితప్పిన వారి వల్ల అత్యాచారాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. లక్ష కోట్ల విలువైన మద్యం అమ్మారు. అందులో రూ.32 వేల కోట్లు జగన్ రెడ్డి కొట్టేశాడు.

8. జలయజ్ఞం ధన యజ్ఞమైంది. కృష్ణా-గోదావరి జలాల్లో బచావత కమిషన్ఏపీకి కల్పించిన ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి దారాదత్తం చేశారు. పోలవరాన్ని దెబ్బతీసి వంశధార నిం స్వర్ణముఖి వరకు చంద్రన్న తలపెట్టిన నదుల అనుసంధానాన్ని నట్టేట ముంచారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి రంగంపై రూ.64వేల కోట్లు ఖర్చు సి 32 లక్షల ఎకరాలకు నీరిస్తే.. జగన్ రెడ్డి మూడున్నరేళ్లలో ఖర్చు చేసింది రూ.9వేల కోట్లు మాత్రమే.

9. పేదలందరికీ ఇళ్లు పేరుతో లబ్దిదారుల్ని అప్పులపాలు చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలు కేంద్ర నిధులే. రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వడం లేదు. చంద్రన్న ప్రభుత్వం కేంద్ర నిధులకు అధనంగా రాష్ట్ర నిధుల నుండి రూ.1.50 లక్షలు ఇచ్చేది. చంద్రన్న 12 లక్షల నాణ్యమైన ఇళ్లు నిర్మించారు. 2.68 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించి గేటెడ్ కమ్యూనిటీలుగా తీర్చిదిద్దారు. జగన్ రెడ్డి మూడున్నర సంవత్సరాల్లో నిర్మించింది 80వేల ఇళ్లు మాత్రమే. చంద్రన్న నిర్మించిన ఇళ్లకు వైసీపీ జెండా రంగులేసుకున్నారు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు దిగమింగారు.

## ఎ) రాష్ట్రంలో సంక్షేమం ప్రారంభమైనదే ఎన్టీఆర్‌తో

- ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే ధ్యేయంగా రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణం అనే వినూత్న సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు.
- పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం నెలకు రూ.30తో సామాజిక భద్రతా పెన్షన్లను ప్రారంభించారు.
- స్కూళ్లలో మధ్యాహ్న భోజనం, కర్షక పరిషత్ ఏర్పాటు - రైతులకు ఎరువులు, విత్తనాలు సింగిల్ విండోతో పంపిణీ - పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు - రైతు చేతికే పట్టాదారు పాస్

పుస్తకాలు - స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు - బీసీ ఫెడరేషన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టారు.

## బి) చంద్రన్న పాలనలో విస్తరించిన సాధికార సంక్షేమం

- చంద్రన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి విభజన సమస్యలు వేధించినప్పటికీ పన్నులు, ఛార్జీలు పెంచకుండానే మూడేళ్లలోనే రూ.2లక్షల కోట్లు సంక్షేమం కోసం ఖర్చు చేసింది.
- జగన్ రెడ్డి పన్నులు, ఛార్జీలు భారీగా పెంచి కూడా సంక్షేమానికి ఇచ్చింది రూ.1.50 లక్షల కోట్లు మాత్రమే. మూడున్నర సంవత్సరాల్లో 5 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు.
- సంక్షేమానికి ఇచ్చిన రూ.1.50 లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.3.5 లక్షల కోట్లు ఏమయ్యాయి? జగన్ రెడ్డి ముఠా దోపిడీకి బలయ్యాయి.
- నవరత్నాలు నవమోసాలు అయ్యాయి. ఇచ్చింది గోరంత.. దోపిడీ కొండంత అయింది. తెచ్చిన అప్పులు, పెంచిన ఛార్జీల్లో వచ్చిన లక్షల కోట్లు లూటీ చేసి ఇప్పుడు సంక్షేమ పథకాల్లో కోతలు పెడుతున్నాడు. ఈ మోసాన్ని కప్పిపెట్టుకోవడానిక ప్రాంతీయ, కుల చిచ్చుకు కుట్రలు చేస్తున్నారు.
- తమ నేరాన్ని ఎదుటివారికి అంటగట్టే అబద్దాల ప్రచారాలు చేస్తున్నారు. చంద్రన్న ప్రభుత్వం జగన్ రెడ్డి కన్నా మెరుగైన సంక్షేమాన్ని ఇచ్చింది. ఇవ్వబోతోంది.

## సి) టీడీపీ సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి :

1 రైతు రుణమాఫీ
2 అన్న క్యాంటీన్లు
3 సంక్రాంతి కానుకలు
4 రంజాన్ తోఫా
5 క్రిస్మస్ కానుకలు
6 చంద్రన్న బీమా
7 సీఎంఆర్ఎఫ్ చెక్కులు
8 పేదలకు కేటాయించిన 5 లక్షల ఇళ్లు
9 విద్యుత్ పీపీఏలు
10 ఉచిత ఇసుక
11 అన్నదాత సుఖీభవ
12 నిరుద్యోగ భృతి
13 పోలవరం టెండర్లు
14 గిరిజన ఫుడ్ బాస్కెట్
15 కాపు రిజర్వేషన్లు
16 ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
17 సాగునీటి ప్రాజెక్టులు
18 బందరు పోర్టు
19 బీసీ,ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ రుణాల
20 విమాన సర్వీసులు
21 రైతు రథం
22 ఎన్టీఆర్ జలసిరి

23 నీరు-చెట్టు
24 NHDP పథకాలు
25 ఎన్టీఆర్ బేబీకిట్స్
26 ఆదరణ పథకం
27 మద్యం పాలసీ
28 పెళ్లి కానుకలు.
29 జర్నలిస్టులకు కేయించిన ఇళ్ల స్థలాలు
30 అన్న అమృత హస్తం
31 ఎస్సీ, ఎస్టీలకు వ్యవసాయ స్థలాలు
32 చంద్రన్న చేయూత
33 చేనేతలకు నూలు, రంగులపై సబ్సిడీలు
34 బ్రాహ్మణ కార్పొరేషన్ స్కాలర్ షిప్స్
35 మా ఇంటి మహాలక్ష్మి
36 పేద విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకం
38 ఉన్నత విద్యానిధి పథకం
39 ఫీజు రీయంబర్స్ మెంట్ 40వేలకు కుదింపు
40 మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు
41 పి.జి. విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన
42 బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు
43 యూనిఫాం 4 జతల నుంచి 3 జతలకు కుదింపు
44 సాంఘీక పాఠశాలల్లో సీట్లు
45 విద్యార్థులకు స్కిల్ డవలప్ మెంట్
46 దివ్యదర్శనం
47 మహాప్రస్థానం

## రద్దు చేసిన ఎస్సీ పథకాలు

1 భూమి కొనుగోలు పథకం
2 బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్
3 కులాంతర వివాహాల ప్రోత్సాహకం
4 అంబేద్కర్ విదేశీ విద్య
5 ఏపీ స్టడీ సర్కిల్స్
6 బుక్ బ్యాంక్ స్కీం
7 ఎస్సీ సబ్ ప్లాన్
8 ఎస్సీ కార్పొరేషన్
9 ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన నిర్వీర్యం
10 NSKFDC రుణాలు
11 స్టాండప్ ఇండియా కేంద్ర ప్రభుత్వ పథకాలు
12 ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్
13 ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు లేవు

## జగన్ రద్దు చేసిన రైతు పథకాలు

1 4, 5 విడతల రైతు రుణమాఫీ

2 అన్నదాత సుఖీభవ

3 రైతు రథం

4 ఎన్టీఆర్ జలసిరి

5 భూ సార కార్డుల పథకం

6 పొలం పిలుస్తోంది

7 చంద్రన్న రైతు క్షేత్రాలు

8 సూక్ష్మపోషకాలకు రాయితీలు

9 జీరో బడ్జెట్/నేచురల్ ఫార్మింగ్

10 నీరు–చెట్టు

11 రాయితీపై యంత్రపరికరాల పంపిణీ

12 పంటకుంటల నిర్మాణం

13 జల సంరక్షణ పథకాలు

## ఈ. సంపద సృష్టే లక్ష్యంగా చంద్రన్న పాలన :

- సంపద సృష్టించడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని సహజ వనరుల్ని అభివృద్ధి చేశారు. పోలవరం, పట్టిసీమతో వ్యవసాయానికి అండగా నిలిచారు. అమరావతి వంటి నగర నిర్మాణంతో లక్షల కోట్ల ఆస్తిని సృష్టించారు.
- కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చింది మొదలు రాష్ట్రంలోని ఆస్తుల్ని తాకట్టు పెట్టడం, అమ్మడం తప్ప చేసిందేమీ లేదు. చివరికి స్టీల్ ప్లాంట్, పోర్టుల్ని సైతం ప్రైవేటు పరం చేశారు.

| No | Project | Visionary | Prisionary Distruction |
|---|---|---|---|
| 1 | అమరావతి | పైసా ఖర్చు లేకుండా భూసేకరణ – సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం - రూ.2 లక్షల కోట్ల ఆస్తి సృష్టి. | ఒక్క పనీ చేయలేదు – లూటీ కోసం భూముల తాకట్టు - |
| 2 | పోలవరం | రూ.11వేల కోట్లు ఖర్చు- ఐదేళ్లలో 73% పనులు పూర్తి - రూ.55వేల కోట్ల డీపీఆర్ ఆమోదం - గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం | నాలుగేళ్లలో 2% మాత్రమే – డీపీఆర్ ఆమోదించుకోలేని చేతకానితనం |
| 3 | సాగునీటి ప్రాజెక్టులు | రూ.71,262 కోట్లతో 62 పనులు చేపట్టి 23 పూర్తి, 32 లక్షల ఎకరాలకు సాగునీరు. | రూ.9వేల కోట్లు ఖర్చు - రివర్స్ టెండరింగ్ - కొత్త ఆయకట్టు శూన్యం |
| 4 | నదుల అనుసంధానం | కృష్ణా-గోదావరి పూర్తి, వంశధార-నాగావళి నుండి పెన్నా వరకు అన్ని నదుల అనుసంధానానికి ప్రణాళిక | కృష్ణా-గోదావరి జలాల్లో బచావత్ కమిషన్ ఏపీకి కల్పించిన హక్కుల్ని కేంద్రానికి దారాదత్తం చేశారు. |
| 5 | పరిశ్రమలు/ పెట్టుబడులు | కియా, అశోక్ లే ల్యాండ్, అపోలో టైర్స్, పెప్సికో సహా 39,480 యూనిట్స్ ఏర్పాటు – 5.13 లక్షల ఉద్యోగాల కల్పన | ఆసియా పేపర్ మిల్, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అదానీ డేటా సెంటర్ వంటి సుమారు 50 ప్రఖ్యాత కంపెనీలు పరార్ |
| 6 | విదేశీ విద్య | పేద పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందించాం. | గతంలో వెళ్లిన వారికీ డబ్బులు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెట్టారు |

| | | | |
|---|---|---|---|
| 7 | రోడ్లు | సి.సి రోడ్లు....24,679 కి.మీలు | 300 కి.మీలు |
| | | బి.టి రోడ్లు........2737.78 కి.మీలు | సున్నా |
| | | గిరిజన రోడ్లు.....119.89 కి.మీలు | సున్నా |
| | | గ్రావెల్ రోడ్లు......13,826 కి.మీలు | సున్నా |
| 8 | విద్యా సంస్థల రాక | ఐ.ఎస్.బి, అమృత్, విట్, ఎస్.ఆర్.ఎం వంటి ప్రఖ్యాత యూనివర్శిటీలు ఏర్పాటు చేశారు | శూన్యం |
| 9 | అంగన్వాడీలు | 5,565 | సున్నా |
| 10 | విద్యుత్ ఉత్పత్తి | 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి | సున్నా |
| 11 | అప్పులు | ఐదేళ్లలో చేసిన అప్పు రూ.1,86,146 కోట్లు | నాలుగేళ్ల అప్పు రూ.5 లక్షల కోట్లు |
| 12 | డిజిటల్ క్లాస్ రూమ్స్ | 1,217 వర్చువల్, 3,640 డిజిటల్ క్లాసు రూంలు | అన్నీ రద్దు చేశారు |
| 13 | ఇళ్ల నిర్మాణం | ఐదేళ్లలో 12 లక్షల ఇళ్లు నిర్మించి లబ్దిదారులకు అందించాం. | 80 వేలు మాత్రమే |
| 14 | దీపం గ్యాస్ కనెక్షన్లు | ఐదేళ్ళ్లలో 32 లక్షల కనెక్షన్లతో పొగ రహిత రాష్ట్రంగా 2017 నాటికి తీర్చిదిద్దారు | గ్యాస్ పై వ్యాట్ పెంపు - కట్టెల పొయ్యి దిశగా అడుగులు |
| 15 | యువత స్వయం ఉపాధి | బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు వర్గాలకు చెందిన 3.75 లక్షల మందికి రూ.6వేల కోట్లు రుణాలు | స్వయం ఉపాధి రుణాలు రద్దు - కార్పొరేషన్ల నుండి వేలాది కోట్లు మళ్లింపు |

| | | | |
|---|---|---|---|
| 16 | జీవన బీమా | 2.65 కోట్ల మందికి బీమా(కుటుంబంలో అందరికీ) | 60 లక్షల మందికి మాత్రమే (కుటుంబంలో ఒకరికి) |
| 17 | అన్న క్యాంటీన్ | 368 క్యాటీన్లు ఏర్పాటు చేసి రూ.5కే భోజనం | క్యాంటీన్లు రద్దు - పేదల్ని పస్తులు పెట్టారు |
| 18 | ఆదరణ | రూ.964 కోట్లతో చేతి వృత్తుల వారికి పరికరాలు | లబ్ధిదారుల వాటా సొమ్ము రూ.47 కోట్లు స్వాహా |
| 19 | పెళ్లి కానుకలు | ఐదేళ్లలో రూ.307 కోట్లు | సున్నా |
| 20 | చెత్త నుండి సంపద కేంద్రాలు | 7813 సంపద సృష్టి కేంద్రాల నిర్మాణం | చెత్తపై పన్ను బాదుడు |

## 5. రూ.34వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు

- జగన్ రెడ్డి 2019-20లో రూ.15,061 కోట్లు కేటాయింపులు చూపించి అందులో రూ.10,478 కోట్లను అన్ని వర్గాలకూ అందించే పథకాల కోసం మళ్లించేశారు. ప్రత్యేకంగా బీసీల కోసం సబ్ ప్లాన్ నిధుల నుండి ఎంత ఖర్చు చేశారు అనే ప్రశ్నకు కనీస సమాధానం లేదు.
- 2020-21, 2021-22, 2022-23 బడ్జెట్లలో బీసీ సబ్ ప్లాన్ అన్న మాటే లేదు. అన్ని వర్గాలకూ అమలు చేసిన పథకాలే బీసీలకు అందిస్తూ.. వాటినే ప్రత్యేక పథకాలుగా ప్రచారం చేస్తున్నారు.
- మూడున్నరేళ్లలో రూ.34వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారు.
- స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారు.
- బీసీల అసైన్డ్ భూములు 8వేల ఎకరాలు బలవంతంగా స్వాదీనం చేసుకున్నారు.
- ఆదరణ పథకాన్ని రద్దు చేసి పరికరాలు తుప్పు పట్టించారు. లబ్దిదారులు చెల్లించిన 10శాతం సొమ్మును స్వాహా చేశారు.
- బీసీలకు విదేశీ విద్య, పెళ్ల కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, రద్దు చేశారు. బీసీ భవనాలను నిలిపేశారు.
- 26 మంది బీసీ నేతల్ని హత్య చేశారు. 650 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారు.
- బీసీ శవాలపైనే జగన్ రెడ్డి కుటుంబ వైభవం ప్రారంభమైంది. బీసీ వర్గానికి(చేనేత) చెందిన జింకా వెంకట నరసయ్యను జగన్ రెడ్డి తాత హత్య చేసి, ఆయన బ్రైరైటీస్ గనిని దురాక్రమించుకున్నారు.
- జీవో నెం.217తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారు. NHDP పథకాలను రద్దు చేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారు.

# 6. జగన్‌రెడ్డి కుటుంబం మద్యం దోపిడీ రూ.31 వేల కోట్లు

- ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మద్యం షాపులు 2,934. వీటికి అదనంగా 840 బార్లు, 94 ఎలైట్ మాల్స్ ఉన్నవి.
- ప్రభుత్వం అధికార లెక్కల ప్రకారం 2019-20 నుండి 2022-23 అక్టోబర్ వరకు మద్యం అమ్మకపు విలువ రూ. 82,713 కోట్లు.
- నిపుణుల అనధికారిక లెక్కల ప్రకారం మద్యం అమ్మకాల విలువ ఒక్క లక్ష కోట్లకు పైగా ఉన్నది. ప్రభుత్వం చూపుతున్న అమ్మకాలకు, నిపుణులు చెప్పే వాస్తవ అమ్మకాల మద్య రూ. 18వేల కోట్ల వ్యత్యాసముంది. ఇది జగన్ రెడ్డి ప్యాలెస్ ను చేరుతున్నది. అందువల్లనే నగదులోనే అమ్మకాలు జరుగుతున్నాడు. డిజిటల్ చెల్లింపులు నిరాకరిస్తున్నారు. అందుకే ప్రభుత్వం చేత మద్యం షాపులు నడుపుతున్నారు.
- రిటైల్ మద్యం షాపుల్లో కొట్టేస్తున్న రూ. 18వేల కోట్లకు అదనంగా డిస్టలరీల నుండి కమిషన్ మరో రూ. 13 వేల కోట్లు మొత్తం రూ. 31 వేల కోట్లు ఇప్పటికే జగన్ రెడ్డి లూటీ చేశారు.

**మద్యం అమ్మకాలపై క్షేత్ర స్థాయిలో నిగ్గుతేలిన నిజాలు**

1. **గ్రామాలు :** ఇక్కడున్న ఒక మద్యం షాపులో ఒక రోజుకు ఒక లక్ష రూపాయలకు తగ్గకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నవి
2. **పట్టణాలు :** ఇక్కడ ఒక రోజుకు ఒక షాపులో రూ. 3 లక్షలకు పైగానే అమ్మకాలు జరుగుతున్నవి.
3. **నగరాలు:** ఒక రోజుకు ఒక షాపులో రూ. 5 లక్షలకు పైగానే అమ్మకాలు జరుగుతున్నవి. పై వివరాలు పరిశీలిస్తే ఒక్కొక్క మద్యం షాపు ద్వారా సరాసరి రూ. 3 లక్షల విలువల మద్యం అమ్మకాలు జరుగుతున్నవి. రాష్ట్రంలో ఉన్న 2,934 షాపుల ద్వారా ఒక ఏడాదికి రూ. 31,687 కోట్ల అమ్మకాలు జరుగుతున్నవి.

- ఒక రోజు మద్యం అమ్మకాల విలువ
  - రూ. 3 లక్షలు X 2,934 షాపులలో = రూ. 88.02 కోట్లు

- ఒక నెల మద్యం అమ్మకాల విలువ
  - రూ. 88.02 x 2,934 షాపులు = రూ. 2,640 కోట్లు
- ఒక ఏడాది మద్యం అమ్మకాల విలువ
  - రూ. 2,640 x 2,934 షాపులు = 31,687.2 కోట్లు

**మద్యం కొనుగోళ్లల్లో లూటీ:-**

- 2019-20 నుండి 2022-23 అక్టోబరు వరకు జగన్ రెడ్డి ప్రభుత్వం రూ. 13.88 కోట్ల కేసుల మద్యాన్ని డిస్టిలరీల నుండి కొనుగోలు చేసింది. ఒక క్వార్టర్ మద్యం కొనుగోలుపై టీడీపీ ప్రభుత్వం కన్నా సరాసరి రూ. 20 అధిక ధర పెంచి కొంటుంది. పెంచిన ఈ రూ. 20 ని డిస్టలరీ వారు కమీషన్ కింద జగన్ రెడ్డికి ఇస్తున్నారు.
- ఒక కేసులో 48 క్వార్టర్ల మద్యం ఉంటుంది. దీని ప్రకారం రూ. 13.88 కోట్ల కేసుల్లో 666 కోట్ల క్వార్టర్ల మద్యం కొనుగోలు చేశారు.

  666 క్వార్టర్లు x రూ. 20 = రూ. 13,200
- డిస్టిలరీల నుండి గడిచిన మూడున్నరేళ్లల్లో జగన్ రెడ్డి రూ. 13,200 కోట్ల కమీషన్ దండుకొన్నాడు. దీనికి రిటైల్ అమ్మకాల్లో కొట్టేసిన రూ. 18,000 కోట్లను కలిపితే తాడేపల్లి ప్యాలెస్ కు రూ. 31వేల కోట్లు చేరాయి. ఇది భారీ కుంభకోణం.
- ఏపీలో కోటి మంది మద్యం సేవిస్తున్నారని అంచనా. కుటుంబానికి 3 సభ్యుల లెక్కన చూసినా 3 కోట్ల మందిపై మద్యం ప్రభావం చూపుతుంది. విషపూరిత మద్యం పోసి కోటి మంది ఇల్లు, ఒళ్లు గుల్ల చేస్తున్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్నారు. మహిళల మాంగల్యాలు తెంచుతున్నారు. రూ. 32వేల కోట్లు దోపిడీ చేశారు.
- జగన్ రెడ్డి మద్యం మాఫియా ఢిల్లీ వరకు విస్తరించింది. సహనేరస్థుడు విజయసాయిరెడ్డి అల్లుడి అన్న శరత్ చంద్రరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది.
- ఆదాన్ డిస్టలరీ విజయసారాయి రెడ్డి అల్లుడి బినామి కంపెనీగా రుజువైంది.
- టీడీపీ ప్రభుత్వ పాలనలో లైసెన్స్ పొందిన డిస్టలరీలనన్నింటినీ జగన్ రెడ్డి మద్యం మాఫియా బెదిరించి సబ్ లీజుల పేరుతో కబ్జా చేశారు. నేరాలు చేయడం ఎదుటి వారిపైకి తోయడం జగన్ రెడ్డి నైజంగా ఉంది. చెప్పేదొకటి చేసే దొకటి. మద్యం వినియోగం తగ్గించడనికి మద్యం రేట్లు 3 రెట్లు పెంచామని చెబుతూ జగన్ రెడ్డి ప్రజల్ని మోసం చేస్తున్నారు.

- మద్య నిషేదం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చి మడమ తప్పి మోసం చేస్తున్నారు. మద్య నిషేదం చేయమని బ్యాంకులకు రాసి ఇచ్చి ఇప్పటికి APSBCL ద్వారా మద్యం తాకట్టు పెట్టి రూ.33వేల కోట్ల అప్పులు తెచ్చారు. సంక్షేమ పథకాల్లో కోతలు కోసి, పన్నులు పెంచి వడ్డీలు కడుతున్నారు.
- జగన్ రెడ్డి పిచ్చి మద్యం సేవించి ఇప్పటికి 86 మంది ప్రాణాలు పోగొట్టుకొన్నారు. ఈ పిచ్చి మద్యం వల్ల మానసిక స్థితి పాడై అత్యాచాలు పెరిగాయి. జగన్ రెడ్డి డబ్బు పిశాచానికి స్వర్ణాంధ్ర కాస్తా.. మద్యాంధ్రగా మారిపోయింది. యువత నిర్వీర్యమౌతున్నది.
- ప్రజాచైతన్యం, ప్రత్యేకించి మహిళా చైతన్యం పెంచాలి. అమ్మ ఒడికి ఇచ్చేది నాన్న బుడ్డితో కొట్టేస్తున్నాడనే వాస్తవాన్ని మహిళలకు తెలియజెప్పాలి. పిచ్చి మద్యం పోవాలంటే చంద్రన్నే రావాలి.

**మద్యం అమ్మకాల విలువ**

| ఆర్ధిక సంవత్సరం | లెక్కల్లో చూపే అమ్మకపు విలువ | లెక్కల్లో చూపే+లెక్కల్లో చూపని అమ్మకపు విలువ |
|---|---|---|
| 2019-20 | రూ.20,046 కోట్లు | రూ.26,000 కోట్లు |
| 2020-21 | రూ.20,895 కోట్లు | రూ.26,000 కోట్లు |
| 2021-22 | రూ.25,182 కోట్లు | రూ.31,000 కోట్లు |
| 2022-23 అక్టోబర్ వరకు | రూ.16,590 కోట్లు | రూ.22,000 కోట్లు |
| **మొత్తం** | **రూ.82,713 కోట్లు** | **రూ.1,05,000 కోట్లు** |

**మద్యం అమ్మకం విలువ నాడు - నేడు**

| సంవత్సరం | చంద్రన్న పాలనలో | సంవత్సరం | జగన్ రెడ్డి పాలనలో |
|---|---|---|---|
| 2014-15 | రూ.11,569 కోట్లు | 2019-20 | రూ.26,000 కోట్లు |
| 2015-16 | రూ.12,655 కోట్లు | 2020-21 | రూ.26,000 కోట్లు |
| 2016-17 | రూ.13,641 కోట్లు | 2021-22 | రూ.31,000 కోట్లు |
| 2017-18 | రూ.17,271 కోట్లు | 2022-23 Oct. వరకు | రూ.22,000 కోట్లు |
| **మొత్తం** | **రూ.55,156 కోట్లు** | **మొత్తం** | **రూ.1,05,000 కోట్లు** |

## మద్యం ద్వారా ప్రభుత్వ రాబడులు

| చంద్రన్న పాలనలో | | జగన్ రెడ్డి పాలనలో | |
|---|---|---|---|
| 2016-17 | రూ.4644 కోట్లు | 2019-20 | రూ.6914 కోట్లు |
| 2017-18 | రూ.5460 కోట్లు | 2020-21 | రూ.11,575 కోట్లు |
| 2018-19 | రూ.6220 కోట్లు | 2021-22 | రూ.14,500 కోట్లు |
| **మొత్తం** | **రూ.16,324 కోట్లు** | **మొత్తం** | **రూ.32,989 కోట్లు** |

- టీడీపీ హయాంలో నాణ్యమైన మద్యం క్వార్టర్ ఖరీదు రూ.60, జగన్ రెడ్డి పాలనలో నాసిరకమైన క్వార్టర్ ఖరీదు రూ.160.
- టీడీపీ హయాంలో బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా అప్పులు చేయలేదు. జగన్ రెడ్డి బేవరేజస్ కార్పొరేషన్ ద్వారా రూ.33వేల కోట్ల అప్పులు చేశారు.
- మద్యం సరఫరాకు APSBCLలో 100 కంపెనీలకు పైగా రిజిస్టర్ అయితే వీటిలో 16 కంపెనీలకే జగన్ రెడ్డి సుమారు 74శాతం ఆర్డర్లిచ్చారు. ఇవన్నీ జగన్ రెడ్డి మరియు ఆయన మాఫియా ముఠా బినామీలే.

## 7. స్థానిక సంస్థల నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లింపు

- కేంద్రం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధుల్లో పంచాయతీలకు చెందిన రూ.8,608.29కోట్లు, మున్సిపాలిటీలకు చెందిన రూ.3,391.71కోట్లు మొత్తం రూ.12వేల కోట్లను జగన్ రెడ్డి జేబులో వేసుకున్నాడు.
- స్థానిక సంస్థల నిధులను కాజేసి, వాటని నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాననడం అత్యంత హాస్యాస్పదం...
- ఏపీలో స్థానిక సంస్థలకు వైసీపీ ప్రభుత్వం చీకటి గ్రహణంలా, ఓ శాశ్వత శాపంలా మారింది...
- వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలతో రాష్ట్రంలోని 12,918గ్రామ పంచాయతీలు, 17మున్సిపల్ కార్పొరేషన్లు, 77మున్సిపాలిటీలు, 30నగరపాలక సంస్థలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి..
- జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి స్థానిక సంస్థల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి జమకాలేదు.
- 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులన్నిటినీ జగన్ రెడ్డి తన స్వలాభాల కోసం దారిమళ్లించి దోచుకుతింటున్నాడు.
- పంచాయతీ సర్పంచ్ లు తమ గ్రామాల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధుల్లేక రోడ్డుమీద అడుక్కోవాల్సిన పరిస్థితిని జగన్ రెడ్డి తీసుకొచ్చారు.
- స్థానిక సంస్థలకు నిధులు, విధులు కేటాయించడమే నిజమైన వికేంద్రీకరణ. వాటి నిధులు రూ.12వేల కోట్లు దారిమళ్లించి వికేంద్రీకరణపై జగన్ రెడ్డి గొడ్డలివేటు వేశాడు. మూడు ముక్కలాటతో విధ్వంస రాజకీయాలు నడుపుతున్నాడు.
- స్థానిక సంస్థల పాలకులు సర్పంచ్ లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు చేసే పోరాటాలకు టీడీపీ అండగా నిలబడాలి.

# 8. మూడుముక్కలాటతో ప్రాంతీయ, కులచిచ్చు కుట్రలు - డైవర్షన్ పాలిటిక్స్

- మూడున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఉత్తరాంధ్ర, రాయలసీమలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు. నవరత్నాలు నవమోసాలు అయ్యాయి. గోరంత ఇచ్చి కొండంత దోచుకుంటన్నారు. అందుకే, గడప గడపకు వెళ్లే మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారు.
- పన్నుల మోత, ధరల వాతతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీ హామీపై మోసం చేశారు.
- మద్యనిషేదంపై మాట తప్పి మద్యం రేట్లు రెండు రెట్లు పెంచడమే కాక నాశిరకం మద్యం పోసి ఇళ్లు ఒళ్లు గుల్లచేస్తున్నారు. జగన్ రెడ్డి కుటుంబమే రూ.2 లక్షల కోట్లు టూటీ చేసింది. ప్రజాధనం మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.
- అక్రమ కేసులు, వైకాపా రౌడీ మూకల దౌర్జన్యాలపై ప్రజాతిరుగుబాటు పెరుగుతోంది. తమ దోపిడీ దుర్మార్గాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ప్రాంతీయ, కులచిచ్చు కుట్రలు చేస్తున్నారు.
- మూడుముక్కలాటతో రాష్ట్ర విచ్ఛిన్నానికి ఒడిగట్టారు. వికేంద్రీకరణ గాలం వేసి విశాఖపై రాబందులు లాగా వాలి విలువైన భూకబ్జాలు, కుట్రలు చేస్తున్నారు.
- మూడు ముక్కలకు చట్టబద్ధత లేదని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టం చేశాయి. అందుకే రాజధాని మార్పుపై శాసనసభకు అధికారం ఉండే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని విజయసాయి రెడ్డి రాజ్యసభలో ప్రైవేటు బిల్లు పెట్టారు.
- రాజధానిని మార్చే అధికారం పార్లమెంటుకే ఉందని జగన్ రెడ్డికి తెలుసు. తనకు అధికారం లేదని తెలిసికూడా జగన్ రెడ్డి మూడుముక్కలు ఆడించడం ప్రాంతీయ, కులచిచ్చు పెట్టి తన దోపిడీ నుంచి ప్రజల దృష్టి మళ్లించే నాటకం ఆడుతున్నారు.
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏమీ చేయలేదు. పైగా రూ.40 వేల కోట్ల విలువైన భూములు కబ్జా చేశారు. 72 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయంటే జగన్ రెడ్డి మాఫియా దోపిడీ తీవ్రత తెలుస్తున్నది.

- రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వలేదు. కియాతో పాటు అనేక పరిశ్రమలపై దాడులు చేశారు. గనులు కొల్లగొడుతున్నారు. ఆర్టికల్చర్ ను దెబ్బతీస్తున్నారు.
- ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి వరదల్లో 62 మంది ప్రాణాలు కోల్పోయారు.
- హత్యా రాజకీయాలు పెచ్చురిల్లారు. ఈ దోపిడీ,దుర్మార్గాల నుంచి ప్రజల్ని మభ్యపెట్టడానికి దృష్టి మళ్లించడానికి శ్రీబాగ్, హైకోర్టు పేరుతో ప్రాంతీయ, కులచిచ్చు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు.
- పదేపదే మోసపోవడానికి రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులేం కాదు. వైకాపా మోసగాళ్లకు బుద్ధిచెప్పి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజల్ని సిద్ధం చేయాలి.

# 9. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, రెడ్ శాండల్ కుంభకోణాలు

| | |
|---|---|
| మైనింగ్ మాఫియా ...................................... | రూ. 35,000 కోట్లు |
| లిక్కర్ మాఫియా ...................................... | రూ. 31,000 కోట్లు |
| ల్యాండ్ మాఫియా...................................... | రూ. 25,000 కోట్లు |
| ఎర్రచందనం మాఫియా ................................ | రూ. 25,000 కోట్లు |
| అంబులెన్స్, బియ్యం వ్యాన్స్, చెత్త వ్యాన్స్ ఇతర కొనుగోళ్లు, కాంట్రాక్టుల్లో కమిషన్లు............. | రూ. 20,000 కోట్లు |
| డ్రగ్స్ మాఫియా ...................................... | రూ. 21,000 కోట్లు |
| సిమెంట్ మాఫియా...................................... | రూ. 12,000 కోట్లు |
| శాండ్ మాఫియా ...................................... | రూ. 10,000 కోట్లు |
| గంజాయి మాఫియా .................................. | రూ. 10,000 కోట్లు |
| రేషన్ బియ్యం మాఫియా.............................. | రూ. 7,000 కోట్లు |
| సెంటు పట్టాలో లూటీ ................................ | రూ. 7,000 కోట్లు |
| **మొత్తం .................** | **రూ. 2.03 లక్షల కోట్లు** |

### ఎ) సరస్వతీ పవర్ కుంభకోణం - భారతీ రెడ్డి

- జగన్మోహన్ రెడ్డికి చెందిన సరస్వతీ పవర్స్ కు ఏకపక్షంగా గనులు లీజు పొడిగింపు, జలాల కేటాయింపు చేశారు. పంటలకు నీరందక సాగర్ ఆయకట్టు కింద రైతులు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి మాత్రం తన సొంత కంపెనీకి జీవితకాలం నీరు మళ్లించుకుంటూ జి.ఓ. ఎం.ఎస్. నం. 16 ను జారీ చేశారు.
- సరస్వతీ పవర్స్ రెన్యువల్ కోసం 25.4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉన్నా... లేదని కోర్టులో తప్పుడు సమాచారం ఇచ్చారు. పర్యావరణ అనుమతుల అప్లికేషన్ లో 25.4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అంగీకరించారు.

- జార్ఖండ్ సి.ఎం హేమంత్ సోరెన్ తన కుటుంబానికి గనుల లీజు కేటాయించుకున్నారని ఇటీవల ఎన్నికల సంఘం, ఆ రాష్ట్ర గవర్నర్ సోరెన్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేసిన మాదిరి జగన్ రెడ్డిని ఎందుకు చేయలేదు?

## బి) బమిడకలొద్దిలో లాటరైట్ పేరుతో రూ.15వేలకోట్ల బాక్సైట్ దోపిడీ - చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి

- విశాఖ–తూర్పుగోదావరి జిల్లా సరిహద్దుల్లో నాతవరం మండలం భమిడికలొద్దిలో 121 హెక్టార్ల విస్తీర్ణంలో జర్తా లక్ష్మణరావు అనే గిరిజనుడి పేరుమీద లాటరైట్ పేరుతో అనుమతులు తీసుకొని యథేచ్ఛగా బాక్సయిట్ తవ్వకాలు సాగిస్తూ వేలకోట్ల దోపిడీకి తెరలేపారు.
- ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చిన్నాన్న వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి, ఆయన పార్టనర్ లవకుమార్ రెడ్డి, వైఎస్ జగన్ రెడ్డి సోదరుడు అనిల్ రెడ్డి భాగస్వామ్యంతో అటవీ చట్టాలను ఉల్లంఘించి యథేచ్ఛగా క్వారీయింగ్ ప్రారంభించారు.
- గిరిజనుల అభ్యంతరాలను పక్కనబెట్టి లాటరైట్ ముసుగులో బాక్సయిట్ తవ్వకాలు సాగిస్తూ ప్రతిరోజు వందలాది లారీల సరుకును కడప జిల్లాలోని భారతీసిమెంట్స్ కు తరలిస్తున్నారు.
- రాబోయే 15ఏళ్లలో 15వేల కోట్లరూపాయల లాటరైట్ తవ్వకాలు చేపడతామని ఒక గిరిజన సంఘ నాయకుడితో విక్రాంత్ రెడ్డి పార్టనర్ లవకుమార్ రెడ్డి చేసిన ఫోన్ సంభాషణ జగన్ రెడ్డి అండ్ కో దోపిడీకి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.
- అడవిలో చెట్లు నరికి 30లక్షల రూపాయల ఉపాధి నిధులతో 14కిలోమీటర్ల ఈ రోడ్డు నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న వేల చెట్లను నరికి 30 అడుగుల రోడ్డు నిర్మించారు.

## సి) రూ.7వేల కోట్ల రేషన్ బియ్యం కుంభకోణం - ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి

- జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కాకినాడ పోర్ట్ ను ప్లాన్ చేసి అరబిందోకు కట్టబెట్టి అక్కడి నుండి బియ్యం అక్రమ ఎగుమతులు ప్రారంభించారు.
- ప్రజాపంపిణీ చట్టం, ఆహార భద్రతా చట్టం కింద పేదలకు ఇచ్చేందుకు కేంద్రం ఇచ్చే బియ్యంలోనూ జగన్ రెడ్డి సర్కార్ దోపిడీకి పాల్పడడం అత్యంత దుర్మార్గం.
- ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జగన్ రెడ్డి బియ్యం కుంభకోణాన్ని బట్టబయలు చేసింది.

- పేదల కోసం ఇచ్చిన బియ్యంలో 5,65,964 మెట్రిక్ టన్నులు జగన్ రెడ్డి అండ్ కో అడ్డంగా బొక్కేశారు.
- కాకినాడ పోర్ట్ నుంచి 2018-19లో 18.09 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయితే, 2020-21లో 31.51లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయి. 2021-22లో ఏకంగా 48 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయి. పంట దిగుబడులు పెరగకపోయినా అసాధారణంగా బియ్యం ఎగుమతులు పెరగడానికి రేషన్ బియ్యం అక్రమ రవాణాయే కారణం.
- కాకినాడ పోర్టు నుండి బియ్యం ఎగుమతుల అసాధారణ పెరుగుదల వివరాలను పరిశీలిస్తే..

| | |
|---|---|
| 2015-16లో | 19.41 లక్షల టన్నులు |
| 2016-17లో | 20.42 లక్షల టన్నులు |
| 2017-18లో | 21.71 లక్షల టన్నులు |
| 2018-19లో | 18.09 లక్షల టన్నులు |
| 2020-21లో | 31.51 లక్షల టన్నులు |
| 2021-22లో | 48.26 లక్షల టన్నులు |

- గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే, కాకినాడ పోర్ట్ కేంద్రంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్, బెనిన్, సెనెగల్, టోజో వంటి దేశాలకు బియ్యం ఎగుమతులు పెరిగాయి.

## డి) డాటెడ్ ల్యాండ్ కుంభకోణాలు

- రాష్ట్రంలో జగన్ రెడ్డి అండ్ కో కళ్లు ఇప్పుడు నిషిద్ధ జాబితా(22-ఏ) లోని చుక్కుల భూములపై పడింది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఎకరాల భూములను వైసీపీ నేతలు తమ అధికార బలంతో అక్రమంగా నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తూ వేల కోట్లు దండుకుంటున్నారు
- నిషిద్ధ జాబితాలో చేరిన తమ చుక్కల భూములను తప్పించాలని రాష్ట్రవ్యాప్తంగా లక్ష వరకు అభ్యర్థనలు వచ్చాయి. 23 వేల అభ్యర్థనలను తిరస్కరించి 3,500 మాత్రమే పరిష్కరించారు.

## విశాఖలో భూముల కబ్జా

- విశాఖలో జగన్ రెడ్డి అండ్ కో భూకబ్జాల ద్వారా 42 నెలల్లో రూ.40 వేల కోట్ల లూటీ జరిగింది.
- తమ సామంతరాజులుగా వేణుంబాకం విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డిలను నియమించుకుని లూటీ చేస్తున్నారు.

**విశాఖలో జే-గ్యాంగ్ 40 నెలల్లో దోచుకున్న భూ దోపిడీ వివరాలు**

| వ.నెం. | దోచుకున్న భూములు | రూ.కోట్లలో |
|---|---|---|
| 1. | విశాఖ ఏజన్సీలో బాక్సయిట్ | 15,000 |
| 2. | విశాఖపరిసరాల 3వేల ఎకరాల 22ఎ భూముల రెగ్యులరైజేషన్ ద్వారా | 6,000 |
| 3. | దసపల్లా భూములు బినామీపేర్లతో కొట్టేయడం ద్వారా | 3,000 |
| 4. | రుషికొండను గుండుకొట్టించడం ద్వారా | 3,000 |
| 5. | ప్రభుత్వ భూముల తాకట్టుతో | 3,000 |
| 6. | గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా అమ్మకం ద్వారా | 2,500 |
| 7. | పంచగ్రామాల భూములు క్రమబద్ధీకరణ పేరుతో | 2,500 |
| 8. | ఎన్ సిసి ల్యాండ్స్ కారుచౌకగా కొట్టేయడం ద్వారా | 1,500 |
| 9. | భోగాపురం - వైజాగ్ రహదారివెంట భూముల ఆక్రమణ | 1,500 |
| 10. | సిబిసిఎన్‌సి చర్చి భూములు | 600 |
| 11. | బే పార్కు | 450 |
| 12. | భోగాపురం ల్యాండ్స్ | 400 |
| 13. | హెటిరోకు భూముల కేటాయింపుతో | 400 |
| 14. | ప్రేమ సమాజం భూములు | 200 |
| | దోచుకున్న మొత్తం భూముల విలువ | 40,050 |

### ఈ) భారతీ సిమెంటు కోసం ధరల పెంపు - సిమెంటు కుంభకోణం

- వైసీపీ అధికారంలోకి రాగానే సిమెంటు కంపెనీలను సిండికేట్‌గా చేసి ధరలను రూ. 250 నుంచి రూ. 400 కు విపరీతంగా పెంచేసి సామన్యులపై భారం మోపి 12 వేల కోట్లు దోచుకున్నారు.
- జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్ కంపెనీ షేరు మూడు నెలల్లో 42 శాతం పెరిగింది. ఇది కంపెనీలను సిండికేట్ చేయడంవల్లనే జరిగింది.

**ఎఫ్) నీలి మీడియాకు వందల కోట్ల ప్రభుత్వ నిధులు తరలింపు.**

- సొంత పత్రిక సాక్షికి ప్రభుత్వం బరితెగించి ప్రజా ధనాన్ని దోచిపెడుతున్నారు.
- 2019 మే 30వ తేదీ నుండి ఇప్పటి వరకు పత్రికలు, మీడియా, హోర్డింగ్స్ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు చేసిన ఖర్చు చేసిన రూ.500 కోట్లు. అందులో జగన్ రెడ్డి అవినీతి పత్రిక సాక్షి మీడియాకు దాదాపు రూ.270 కోట్ల ప్రజాధనం దారపోసారు.

**జి) సాక్షి పాలెగాళ్లకు.. రాష్ట్ర సంపద దోచిపెడుతున్నారు :**

- సాక్షిలో పనిచేసే జీతగాళ్లను ప్రభుత్వ సలహాదారులుగా నియమించి వందల కోట్ల ప్రజాధనం దోచిపెడుతున్నారు.
- జీతంపైనే ఆధారపడి బ్రతుకుతున్న చిరుద్యోగులకు, పెన్షన్ దారులకు కోతలు కోస్తూ జగన్ రెడ్డికి ఊడిగం చేసే తాబేదారులకు లక్షల్లో జీతాలిస్తూ పోషించడం దుర్మార్గం.
- దాదాపు 50 కు పైగా సలహాదారులలో 30 మంది తన సొంత సామాజిక వర్గం కాగా అందులో 15 మంది ఐరావతాలకు క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి.. ప్రజా ధనం వృధా చేస్తున్నారు.
- జగన్ అడ్డగోలు వ్యవహారాలు చూడలేక, రబ్బర్ స్టాంపుగా ఉండలేక కొంత మంది రాజీనామా చేసి వెళ్లారు.

**హెచ్) ఓబులాపురం మైనింగ్**

- కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతానని రూ.15 వేల కోట్ల విలువైన ఓబులాపురం గనులను దోచుకున్న గాలి జనార్ధనరెడ్డికి మళ్లీ గనులు కేటాయించేందుకు ఏకపక్షంగా ఆదేశాలిచ్చారు.
- గాలి జనార్ధనరెడ్డి, జగన్‌రెడ్డిల అవినీతి దాహానికి శ్రీలక్ష్మి, రాజగోపాల్, శివశంకర్‌రెడ్డి వంటి ఎంతోమంది అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లొచ్చారు.
- నిబంధనలకు విరుద్ధంగా అటవీ భూముల్లో మైనింగ్ చేసిన కంపెనీ ఆర్‌ఆర్ గ్లోబల్ ద్వారా సాక్షిలోకి వందల కోట్లు తరలించిన కంపెనీకి తిరిగి మైనింగ్ హక్కులు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.
- గనుల సరిహద్దులు చెరిపివేయడం, అటవీ, మైనింగ్ చట్టాలను ఉల్లంఘించడం, లీజు పరిమితికి మించి తవ్వకాలు చేయడం, అడవుల నరికివేత, రోడ్ల నిర్మాణం, దేవాలయాలను

ధ్వసం చేయడం వంటి ఎన్నో అక్రమాలకు పాల్పడిన ఓఎంసీపై సీబీఐ, సీఈసీ విచారణ జరిపి నిషేధం విధించాయి.

**ఐ) లేపాక్షి - మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు**

- 2008లో తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో అనంతపురం రైతుల్ని బెదిరించి, భయపెట్టి 4వేల ఎకరాలకు పైగా సేకరించారు.
- ఆ భూముల్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ. 4500 కోట్లకు పైగా అప్పులు తీసుకున్నారు. అందులో నుండి రూ. 750 కోట్లను కమిషన్ల రూపంలో భారతిరెడ్డి మాఫియా, జగతి పబ్లికేషన్స్, ట్రెడెంట్ లైఫ్ సైన్సెస్ లోకి మళ్లించారు.
- నాడు ఇచ్చిన భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకపోగా, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక లేపాక్షి నాలెడ్జ్ తో దివాళా పిటిషన్ దాఖలు చేసి రూ. 15 వేల కోట్ల విలువైన భూముల్ని కొట్టేసే కుట్ర చేస్తున్నారు.
- రూ. 4 కోట్లు కూడా ఆదాయం లేని ఎర్తిన్ అనే కంపెనీని తన మేనమామ, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కొడుకు డైరెక్టర్ గా ఉన్న కంపెనీతో ఆ భూములు కొనుగోలు పేరుతో ప్లాన్ చేశారు.
- అసలు, వడ్డీ మొత్తం కలిపి రూ. 15వేల కోట్ల వరకు బ్యాంకులకు రావాల్సి ఉండగా, కేవలం రూ. 500 కోట్లకు ఆ భూములు మొత్తం ఎర్తిన్ అనే కంపెనీ ద్వారా దక్కించుకునేలా బ్యాంకులపై ఒత్తిడి తెచ్చారు.

**జె) వాన్ పిక్ ను కొట్టేసేందుకు ఏ1, ఏ2 కుట్ర**

- గుంటూరు ప్రకాశం జిల్లాల పరిధిలో వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్‌తో 2008 మార్చి 11న ఒక సంస్థను ఏర్పాటు చేసి, 27,029 ఎకరాల ప్రభుత్వ, పంట భూములను అప్పగించి పరిశ్రమల నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నారు.
- ఆ భూముల్లో వాన్‌పిక్ అభివృద్ధి పనులు చేపట్టక పోగా, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మళ్లించారు. ఓడరేవుల అభివృద్ధి కోసం తీసుకున్న భూములను ఇతర సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుని కట్టబెట్టింది.
- నిమ్మగడ్డ ప్రసాద్‌కు భూములు కేటాయించినందుకు ప్రతిఫలంగా జగన్ రెడ్డి కంపెనీల్లో

రూ.858 కోట్లు పెట్టారు. వేల కోట్ల విలువైన ఈ భూముల్ని కొట్టేసేందుకు వేగంగా పావులు కదుపుతున్నారు.

### కె) ఎర్ర చందనం మాఫియా - పెద్దిరెడ్డి గ్యాంగ్

- తెలుగుదేశం హయాంలో ఎర్రచందనం చెట్లను కంటికి రెప్పలా కాపాడితే నేడు ఎర్రచందనం చెట్లు కంటికి కనిపించకుండా వైసీపీ నేతలు దోచేస్తున్నారు.
- కడప, చిత్తూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని వైసీపీ నేతలు ఎర్ర చందనం స్మగ్లింగ్ తో వేల కోట్లు దోచుకుంటున్నారు.
- సీఎం జగన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అండదండలతో ఎర్రచందనం మాఫియా రెచ్చిపోతోంది. వైసీపీ నేతలు మూడున్నరేళ్లలోనే రూ. 10 లక్షల కోట్ల విలువైన 3 లక్షల టన్నుల ఎర్ర చందనం విదేశాలకు తరలించారు.
- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిదున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ విజయానందరెడ్డి, కొల్లం గంగిరెడ్డి కనుసన్నల్లో చిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని సముద్ర మార్గాన విదేశాలకు తరలిస్తున్నారు.
- ఎర్ర చందనం మాఫియాతో వైసీపీకి సంబంధాలున్నాయి, కొల్లం గంగిరెడ్డి వైసీపీ అధినేత జగన్ సన్నిహితుడన్నది బహిరంగ రహస్యమే.
- ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన చిత్తూరు జిల్లా వైకాపా నేత విజయానందరెడ్డికి నెల్లూరు రీజనల్ ఆర్టీసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు.
- వైసీపీ మాఫియాకు అడ్డుకట్ట వేయకపోతే మొత్తం రాష్ట్రాన్నే కొల్లగొట్టేస్తారు. తెరవెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతోనే ఎర్రచందనం స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు.

### ఎల్) బీచ్ శాండ్ - మోనోజైట్ - ఇసుక కుంభకోణాలు

- రాష్ట్రంలోని 17 ప్రాంతాల్లో 18,367 హెక్టార్లలో బీచ్ శ్యాండ్ తవ్వకాలకు ప్రాస్పెక్టివ్ లెస్సీగా ఎపిఎండిసిని నామినేట్ చేస్తూ రాష్ట్రం నుంచి కేంద్ర అణు ఇంధనశాఖకు ప్రతిపాదనలు వెళ్లాయి.
- రాష్ట్రంలో మొత్తం 17చోట్ల బీచ్ శ్యాండ్ మైనింగ్ కు అనుమతి కోరగా, కేవలం రెండుచోట్ల మాత్రమే గత ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో అనుమతులు వచ్చాయి.
- విశాఖజిల్లా భీమునిపట్నంలో 90.15 హెక్టార్లు (222 ఎకరాలు), మచిలీపట్నంలో 1978.47

హెక్టార్లు (4,888ఎకరాలు)లలో బీచ్ శ్యాండ్ మైనింగ్ కు అనుమతిస్తూ కేంద్ర అణుఇంధన శాఖ 25-3-2021, 15-4-2021 న ఎపిఎండిసికి అనుమతులు ఇచ్చింది.

- మరో 15చోట్ల బీచ్ శ్యాండ్ మైనింగ్ కు అనుమతులు తెచ్చుకునేందుకే వైసిపి ఎంపిలు పార్లమెంటులో కేంద్రాన్ని ప్రశ్నించినట్లు స్పష్టమవుతోంది.
- అణుశక్తి ఇంధన విభాగం నేరుగా ప్రధానమంత్రి పరిధిలో ఉండటంతో ఇతర మార్గాల్లో సమాచారం తెలుసుకోవడం కష్టం కనుక పార్లమెంటులో ప్రశ్నను అస్త్రంగా వైసిపి ఉపయోగించుకోవాలని ప్రయత్నించగా కథ అడ్డం తిరిగింది.
- దీనినిబట్టి జగన్ అండ్ కో రాష్ట్రంలోని 17ప్రాంతాల్లో బీచ్ శాండ్ పేరుతో కొట్టేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించిన 163మిలియన్ టన్నుల ఖనిజం విలువ రూ.2,93,400 కోట్లు.
- ఇసుక మాఫియా ద్వారా రూ. 10 వేల కోట్ల కుంభకోణం జరుగుతోంది. టీడీపీ పాలనలో రూ. 10 వేలున్న ట్రాక్టర్ ఇసుక నేడు రూ. 50 వేలకు పెంచారు. భవన నిర్మాణ రంగం కుదేల్కెంది. 125 వృత్తులు, వ్యాపారాలు దెబ్బతిన్నాయి.

### ఎం) గంజాయి-డ్రగ్స్ కుంభకోణాలు :

- ఒకప్పుడు అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గంజాయిప్రదేశ్ గా మారింది
- గంజాయి అక్రమ రవాణాలో ఏపీ మొదటి స్థానంలో ఉందని, ఏపీలో దొరికినంత గంజాయి దేశంలో మరే ఇతర రాష్ట్రంలో దొరకలేదని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) నివేదిక 2021 వెల్లడించింది.
- టీడీపీ హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్, ఎంజీఎన్.ఆర్.ఈజీఎస్ పనులు వంటి వాటిలో ఏపీ నెం 1 స్థానంలో ఉంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో నెం.1 స్థానంలో ఉంది.
- 2021లో దేశ వ్యాప్తంగా 7,49,761 కిలోల గంజాయి పట్టుబడితే అందులో 2,00,588 కిలోలు అంటే సుమారు 30శాతం రాష్ట్రంలోనే పట్టుబడింది.
- పట్టుబడ్డ గంజాయి కేజీలు 2,00,588 x రూ.27 వేలు = రూ.5400 కోట్లు. ఇది కేవలం పట్టుబడినది మాత్రమే.. పట్టుబడకుండా ఉన్నదెంతో జగన్ రెడ్డికే తెలియాలి.

- మత్తు పధార్ధాలకు బానిసలై రాష్ట్రంలో ఒక్క ఏడాదే (2021లో) 571 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది.
- విశాఖ, తూ.గో ఏజెన్సీ ఏరియాల్లో విజయసాయిరెడ్డి, స్థానిక వైసీపీ నేతల ఆధ్వర్యంలో సుమారు 15 వేల ఎకరాల్లో గంజాయి సాగవుతోంది.
- టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తే నేడు గంజాయి డెన్ గా అభివృద్ధి చేశారు. గంజాయే కాదు, ? హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్ధాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతోంది.
- గంజాయి మాఫియా డాన్ అనంతబాబుకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు. ఆయన దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు.
- గతంలో గుజరాత్ ముంద్రా పోర్టులో ఆఫ్ఘనిస్తాన్ నుండి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న 72 వేల కోట్ల విలువైన హెరాయిన్ పట్టుబడింది.
- టీడీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి అనే పదమే వినిపించకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటే.. నేడు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం మాఫియాలకు అడ్డాగా మార్చి ప్రజల్ని దోచుకుంటున్నారు.
- మూడున్నరేళ్లలో లక్ష కోట్ల విలువైన మద్యం తాపించాడు. అందులో ఇప్పటికే రూ.35 వేల కోట్లు కొట్టేశాడు.

# 10. ప్రశ్నిస్తే దాడులు - అక్రమ కేసులు - కుట్రలు

## ఎ) అక్రమ కేసులు పెట్టే పోలీసు అధికారులపై ప్రైవేటు కేసులు, ప్రజాబలంతో ఎదుర్కొందాం

- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి వారి ఇళ్లపై విచక్షణారహితంగా దాడులకు తెగబడుతున్నారు.
- 1996లోనే డాక్టర్ డి కె బసు వర్సస్ వెస్ట్ బెంగాల్ కేసులో సుప్రీం కోర్టు చెబుతూ క్రిమినల్ కేసును దర్యాప్తు చేసే పోలీసు అధికారి తప్పనిసరిగా యూనిఫాం, పేరుతో కూడిన బ్యాడ్జీ ధరించాలని స్పష్టంగా చెప్పినా సీఐడీ పాటించడంలేదు. నోటీసు ఇవ్వకుండా, యూనిఫాం కూడా లేకుండా నేరుగా ఇళ్లల్లోకి వెళ్లి దౌర్జన్యం చేస్తూ తనిఖీలు చేస్తున్నారు. ఇళ్లల్లో తల్లులు పిల్లలకు పాలు ఇస్తున్నారన్న కనీస అవగాహన లేకుండా తనిఖీలు నిర్వహించడం చట్ట విరుద్ధం.

| హోదా | కేసుల సంఖ్య | నాయకుల సంఖ్య |
|---|---|---|
| నాయకులు | 300 | 250 |
| కార్యకర్తలు | 75 | 1249 |
| సోషల్ మీడియా కార్యకర్తలు | 100 | 120 |
| **మొత్తం** | **475** | **1619** |

- ప్రతిపక్షంపై వైసీపీ గూండాలు చేస్తున్న ఆటవిక దాడులు, హత్యలను పోలీసు అధికారులు నిరోధించకపోగా, తిరిగి బాధిత ప్రతిపక్ష నేతలపైనే అక్రమ కేసులు బనాయిస్తుండటం జగన్ రెడ్డి పాలనలోనే చూస్తున్నాం.
- ఇటువంటి అధికారులు పెట్టే అక్రమ కేసులు, పోలీసు టార్చర్ పై ఆధారాలు సేకరించి ప్రైవేటు కేసులు వేయాలి. వైసీపీ అరాచకాలకు కొమ్ముకాస్తున్న కళంకిత(టెయింటెడ్) పోలీసు అధికారులకు శిక్షపడేలా ప్రైవేటు కేసులు వేసి పోరాడాలి.
- పోలీసు అధికారుల్లో కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలుదన్ని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టులకు పాల్పడి, కస్టోడియల్ టార్చర్ కు పాల్పడే ఏ అధికారినీ వదిలిపెట్టకూడదు.

## 2. నేరాలు ఘోరాల్లో ఏపీ అగ్రస్థానం

- అభివృద్ధిలో రాష్ట్రాన్ని చిట్టచివర నిలిపిన జగన్ రెడ్డి, నేరాలు ఘోరాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టారు. శాంతిభద్రతల నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గడిచిన మూడున్నరేళ్లలో మహిళల రక్షణ గాల్లో దీపమైంది.
- మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల జాబితాలో దేశంలోనే ఏపీని జగన్ రెడ్డి అగ్రస్థానంలో నిలిపాడు.
- నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్ట్ (NCRB) ప్రకారం మహిళలపై నేర ఘటనలు 2018తో పోలిస్తే 2021 నాటికి 34.10శాతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది.
- రోజుకు సగటున 49 అఘాయిత్యాలు జరుగుతున్నాయి
- మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే ఘటనలు దేశంలోనే అత్యధికంగా ఏపీలో చోటు చేసుకోవడం ప్రమాదానికి సంకేతం. దేశవ్యాప్తంగా ఈ తరహా ఘటనలపై 7,788 కేసులు నమోదుకాగా అందులో 2,370(30.43%) కేసులు ఏపీ నుంచే నమోదయ్యాయి.
- రాష్ట్ర జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో 70శాతం మంది హత్యా నేరాల్లో శిక్ష పడినవారే ఉన్నారు.
- జగన్ రెడ్డి పాలనలో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. కారాగారాల్లో సామర్థ్యానికి మించి అదనంగా 32.3శాతం మంది ఖైదీలున్నారని కేంద్ర హోంశాఖ విడుదల చేసిన నివేదిక స్పష్టం చేస్తోంది.

## 3. ప్రజాబలంతో వైసీపీ దాడులు తిప్పికొట్టాలి

- వైసీపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం అసాధ్యమని ఐ ప్యాక్ సంస్థ తేల్చి చెప్పడంతో అసహనంతో ఊగిపోతున్న జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి అరాచకం సృష్టించడం ద్వారా మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని దుష్ట పన్నాగాలు పన్నుతున్నాడు.
- ఈ ఎన్నికల్లో గెలిస్తే మరో 30ఏళ్లు మనమే అధికారంలో ఉంటామంటూ పార్టీ క్యాడర్ ను రెచ్చగొడుతున్నాడు. "Why not 175" అంటూ బూటకపు ప్రచారం చేస్తున్నాడు. 98శాతం హామీలు పూర్తిచేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

- బాబాయ్ ని గొడ్డలితో నరికి చంపినందుకు ఆయనకు పులివెందుల ప్రజలు ఓట్లు వేయాలా? వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 15సీట్లే వస్తాయి. జగన్ రెడ్డి జైలుకెళ్లడం జగమెరిగిన సత్యం.
- జగన్ రెడ్డి చెత్త పాలన, అరాచకపు విధానాలు, మోసకారి సంక్షేమంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి.

## 4. వివేకానందరెడ్డి హత్య - జగన్ కుటుంబ పాత్ర

- జగన్ రెడ్డి సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని కుటుంబ సభ్యులే అత్యంత కిరాతకంగా గొడ్డళ్లతో నరికి చంపారు. ముఖ్యమంత్రిగా ఉండీ సొంత చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు?
- తన తండ్రి కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును సునీత వేడుకుంది. ఈ క్రమంలో వివేకా కేసును విచారణ చేసి, హంతకులను కటకటాల వెనక్కి నెట్టడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని , కేసు విచారణ చేసే సీబీఐ అధికారులను కూడా ఏపీ ప్రభుత్వం వేధిస్తోందని సుప్రీం కోర్టు వ్యాఖ్యలు చేసింది.
- బాబాయ్ ని చంపిన హంతకులను శిక్షించకుండా, తన తాడేపల్లి కోటలో దాచిపెడుతున్న జగన్ రెడ్డి ప్రజల సొమ్ముతో బాబాయ్ హంతకులకు బెయిల్ తెచ్చేందుకు కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నాడు.
- కేసుకు సంబంధించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, తన తండ్రి భాస్కరరెడ్డి, భారతీరెడ్డి కుటుంబీకుల పేర్లు సీబీఐ అఫిడవిట్ ద్వారా స్పష్టమైనప్పటికీ జగన్ రెడ్డి నోరు మెదపకపోవడం దేనికి సంకేతం?

## 5. నెల ముందే హత్యకు కుట్ర - రూ.40కోట్లు సుపారీ సుపారీ

- "వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు నెలరోజుల ముందే 2019 ఫిబ్రవరి 10న ఏ-1 ఎర్ర గంగిరెడ్డి ఇంటివద్ద కుట్ర జరిగింది. ఈ కుట్ర జరిగిన సమయంలో ఏ-4 షేక్ దస్తగిరి, ఏ-5 డి శివశంకర్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కరరెడ్డి(అవినాష్ రెడ్డి తండ్రి), వైఎస్ మనోహర్ రెడ్డి ఉన్నారు. ఏ-5 డి శివశంకర్ రెడ్డి హత్యకు రూ. 40కోట్లు సుపారీ ఇవ్వాలని నిర్ణయించారు.

- ఏ-2 యాదాటి సునీల్ యాదవ్ దస్తగిరికి ముందుగా కోటి రూపాయలు ఇచ్చారు. ఏ-2 గజ్జల ఉమాశంకర్ రెడ్డి కి కూడా ఎర్రగంగిరెడ్డి కోటి రూపాయలు ఇవ్వాల్సి ఉంది" (సుప్రీంకోర్టుకు సీబీఐ సమర్పించిన అఫిడవిట్ ఆధారంగా)

## 6. ఐగుగురు రాబందుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

- రాష్ట్రాన్ని ఐదుగురు గజ దొంగలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి (ఐదుగురు కాలకేయులు) రాష్ట్రాన్ని జలగల్లా పట్టి పీడిస్తున్నారు. రాబందుల్లా ప్రజల, ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటున్నారు.
- దోపిడీ సొమ్ముతో తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కులాల మధ్య చిచ్చుపెట్టి, ప్రజలను విభజించి, పాలించే సూత్రాన్ని అమలు చేయాలని పన్నాగాలు పన్నుతున్నారు.
- న్యూడ్ వీడియోతో అడ్డంగా దొరికిన డర్టీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై చర్యలు తీసుకోకపోగా కులచిచ్చు పెట్టే కుట్రలు చేయడం జగన్ రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం.
- జగన్ రెడ్డి దుర్మార్గపు విధానాలపై మన పార్టీ ఎప్పటికప్పుడు అప్రమత్తమై సమర్థవంతంగా తిప్పికొట్టాలి. ఐదుగురు కాలకేయుల దుష్ట ఆలోచనలను ప్రజల్లో ఎండగట్టాలి.

## 7. అన్న క్యాంటీన్లపై దాడులు - ఆటంకాలు

- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, బడుగు, బలహీన వర్గాల జీవన స్థితిగతులు తలకిందులయ్యాయి. పేదవాడి కడుపు నింపడానికి కష్టాలు తీర్చడానికి తెలుగుదేశం , అన్నా క్యాంటీన్ ఉందనే భరోసా నింపాలి.
- జగన్ రెడ్డి ప్రభుత్వం పేదవాడికి అన్నం పెట్టడం లేదు, పెట్టేవారిపై దాడులు చేస్తోంది. కుప్పం, తెనాలి తదితర ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ నిర్వాహకులపై వైసీపీ గూండాలు, పోలీసులు దాడులకు పాల్పడ్డారు. అన్నా క్యాంటీన్ నిర్వాహకులపై అక్రమ కేసులు, నిర్బంధాలు, ఘర్షణలు సృష్టించి ఆటంకాలు సృష్టిస్తోంది.
- ఈ క్రమంలో ప్రతి నియోజకవర్గంలో వీలైనన్ని అన్నా క్యాంటీన్లను నెలకొల్పాలి. జగన్ రెడ్డి పేదల ద్రోహి అని ఆచరణాత్మకంగా రుజువుచేయడానికి అన్నా క్యాంటీన్లు ఉపయోగపడతాయి.

## 8. అమరావతి - అరసవిల్లి పాదయాత్రకు ఆటంకాలు

- ఏపీకి అమరావతినే రాజధానిగా కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని అమరావతి రైతులు సెప్టెంబర్ 12న అమరావతి నుండి అరసవెల్లి వరకు పాదయాత్రను చేపట్టారు.
- ఈ పాదయాత్రను అడ్డుకోవడానికి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అడుగడుగునా దాడులు, హత్యాయత్నాలు, బెదిరింపులు, నిరసనలు, నిర్బంధాలతో పేట్రేగినా మొక్కవోని దీక్షతో రైతులు రాజమండ్రి వరకు పాదయాత్ర చేరడంతో వైసీపీ నాయకులు అసహనంతో ఊగిపోయారు.
- ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వైసీపీ గూండాలు దాడులకు తెగబడ్డారు. పెట్రోల్ సీసాలు, ఇనుపరాడ్లు, కర్రలు, వాటర్ బాటిళ్లు రైతుల మీదకు విసిరి చంపేస్తామని బెదిరింపులకు దిగారు.
- పోలీసులు వైసీపీ అరాచకాలకు పరోక్షంగా అండగా నిలిచారు. కోర్టు తీర్పులకు అనుగుణంగా త్వరలో తిరిగి ప్రారంభించనున్న అమరావతి – అరసవిల్లి పాదయాత్రకు ప్రతి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇన్ చార్జులు పూర్తిగా సహాయ,సహకారాలు అందించి రైతులకు అండగా నిలవాలి.
- పాదయాత్ర చేస్తున్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తోడ్పాటునందించాలి. “సేవ్ అమరావతి – సేవ్ ఆంధ్రప్రదేశ్” నినాదం రాష్ట్రమంతా వినిపించేలా మన పార్టీ అన్ని విధాలా రాజధాని రైతులకు అండగా నిలబడాలి.

# 11. లూటీ కోసం అప్పులు - మౌలిక రంగాల విధ్వంసం

| | |
|---|---|
| ప్రభుత్వ రుణం | రూ. 4,08,000 కోట్లు |
| కార్పొరేషన్ల రుణాలు | రూ. 1,41,761 కోట్లు |
| పెండింగ్ బిల్లులు | రూ. 1,31,000 కోట్లు |
| కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల పెండింగ్ | రూ. 20,650 కోట్లు |
| వివిధ సంస్థల నుంచి తీసుకున్న ఫిక్స్ డ్ డిపాజిట్లు | రూ. 9,580 కోట్లు |
| పబ్లిక్ అకౌంటు నిధుల నుంచి తీసుకున్నవి | రూ. 19,200 కోట్లు |
| 14, 15 వ ఆర్థిక సంఘం నిధులు | రూ. 7,660 కోట్లు |
| లిక్కర్ బాండ్ల ద్వారా తీసుకొచ్చిన అప్పు | రూ. 8,305 కోట్లు |
| **మొత్తం అప్పు** | **రూ. 7,46, 156 కోట్లు** |

- ఈ ఆర్థిక సంవత్సరం 8 నెలల్లో తెచ్చిన రుణాలు రూ. 54,321 కోట్లు. అంటే నెలకు రూ. 7,500 కోట్లు అప్పు చేశారు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేసిన అప్పు రూ. 5 లక్షల కోట్లు. సంక్షేమానికి ఖర్చు చేసింది కేవలం రూ. 1.5 లక్షల కోట్లే. మిగిలిన మూడున్నర లక్షల కోట్లు ఏమయ్యాయి? పెంచిన ఛార్జీలు, వేసిన పన్నులు ద్వారా వచ్చిన రాబడులు ఎటుపోయాయి? రోడ్లు లేవు, ప్రాజెక్టులు లేవు. విద్యుత్ ప్లాంట్లు నిర్మించలేదు. నిధులు ఏమయ్యాయి. జగన్ రెడ్డి లూటీకి బలైపోయాయి.
- ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ప్రతీ రూపాయిని, తెచ్చిన ప్రతీ పైసా అప్పును ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వెచ్చించాలి. కానీ జగన్మోహన్ రెడ్డి తన సొంత కంపెనీలకు, బినామీలకు, సాక్షి పత్రిక, ఛానెల్ కు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోచిపెడుతున్నారు.

## ఎ) అమరావతి విధ్వంసం

### రూ. 2 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్థి నిరర్థక ఆస్తిగా మార్చివేశారు :-

- ఏపీకి అమరావతినే రాజధానిగా కొనసాగించాలని (03.03.22)న హైకోర్టు తీర్పునిస్తే,

కోర్టు ఆదేశాలను కూడా జగన్ రెడ్డి ధిక్కరించి మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ చిచ్చుపెడుతున్నాడు.

- రాజధాని లేని రాష్ట్రంగా దేశంలో రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేశారు.
- అమరావతిలోని 139 సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయి.
- రైతులిచ్చిన భూముల నుండి వచ్చే నిధులతో అమరావతిని నిర్మించే విధంగా ప్లాన్ చేయబడింది. రాజధానిలోని మిగులు నిధులతో 175 నియోజకవర్గాల అభివృద్ధికి ఉపయోగపడగలవు.
- అమరావతి విధ్వంసం అంటే రాష్ట్ర విధ్వంసమే. విశాఖ భూములు దోచుకోవడానికే అమరావతిపై దుష్ప్రచార దాడి చేస్తున్నారు.

## బి) పోలవరం - జలవనరులు - నదుల అనుసంధానం:-

- 2019 మే 30న ప్రమాణ స్వీకారం చేసిన అదే రోజున నవయుగ సంస్థచే పనులు నిలిపివేశారు.
- సమర్ధవంతంగా పనులు నిర్వహిస్తున్న నవయుగ సంస్థను మర్చడం వలన ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవడం, ప్రాజెక్టు వ్యయం పెరగటం, లోపాలు జరిగితే బాధ్యతను నిర్ధారించడం కష్టమౌతుందని పోలవరం ప్రాజెక్టు అధారిటి ఆగస్టు 13, 2019వ తేదీన తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. (10వ పీపీఏ మినిట్స్)
- పీపీఏ అదేశాలను దిక్కరించి వారికి కనీసం సమాధానమివ్వకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో సింగిల్ టెండర్ ను ఆమోదించి తమకు కావాల్సిన సంస్థకు 6 నెలల తరువాత పనులు అప్పగించారు.
- ఆ సంస్థకు అనుభవం లేకపోవడం వలన అప్పటి వరకు పని చేసిన అధికారులను బదిలీ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వకపోవడం వలన అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు నత్తనడకన జరుగుతున్నాయి.
- 2020 ఆగస్టు – అక్టోబర్ వచ్చిన వరదల వలన డయాఫ్రం వాల్ కొంత మేర దెబ్బతిందని ట్రిపుల్ ఐటీ నిపుణుల కమిటీ నిర్ధారించింది. జగన్ రెడ్డి అధికారానికి వచ్చిన తరువాత 14 నెలలు పోలవరం జాప్యం చేశారు. అందువల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది.

- 2019 మే 01న పని చేస్తున్న నవయుగ సంస్థను కొనసాగించి ఉంటే 10వ పీపీఏ ఆదేశాలను పాటించి ఉంటే 2020 వరదల నాటికి పనులు పూర్తి అయిపోయి డయాఫ్రం వాల్ దెబ్బతిని ఉండేది కాదు.
- ఇవేమి చేయకుండా 14 నెలల పాటు ప్రాజెక్టు సైట్ లో కార్యక్రమాలను నిలిపివేసి ఆ తరువాత వచ్చిన వరదల వలన డయాఫ్రం వాల్ దెబ్బతింటే అది తెలుగుదేశం బాధ్యత అని చెప్పడం వారి తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నం మాత్రమే.
- చంద్రబాబు నాయుడు గారు 5 ఏళ్లల్లో దాదాపు రూ.11,537 కోట్లు ఖర్చు పెట్టి దాదాపు 71 శాతం పూర్తి చేశారు. జగన్ రెడ్డి 2019 నుండి ఆగస్టు 31, 2022 నాటికి రూ.4,748 కోట్లు వ్యయం (సెప్టెంబర్ 21, 2022 అసెంబ్లీ సమావేశాల్లో సమాధానం) చేసి 10 శాతం కూడా పనులు పూర్తి చేయలేదు. కేంద్రం రీయంబర్స్ చేసిన రూ.4వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు.

**జలవనరులు**

- చంద్రబాబు పాలనలో ఐదేళ్లలో రూ.68,293.94 కోట్ల వ్యయంతో 62 ప్రాజెక్టులను చేపట్టి, ప్రాధాన్యత క్రమంగా 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందించారు.
- జగన్ రెడ్డి మూడున్నరేళ్లల్లో జల వనరుల ప్రాజెక్టులకు రూ. 17,534.31 ఖర్చు చేశారు. అంటే ఏడాదికి ఖర్చు చేసింది 5,844.77 కోట్లు మాత్రమే. అందులోను జీతాలకు పోను ఖర్చు చేసింది సగమే.
- ఆఖరికి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు వ్యయం చేయకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొని పోయి 62 మంది చనిపోయారు. పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకొని పోయి లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలయ్యింది.

**నదుల అనుసంధానానికి గండి**

- గోదావరి నుండి పెన్నా వరకు నదులు అనుసంధానం చేసి, రాష్ట్రంలో చిన్నా, పెద్దా నదులను కలిపి కరువును పారతోలాలన్న లక్ష్యంతో గత తెలుగుదేశం ప్రభుత్వం మహా సంగమానికి శ్రీకారం చుట్టింది.

- చంద్రబాబు నాయుడు గారు దేశంలోనే మొట్ట మొదటి సారిగా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పట్టిసీమను కట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి అపర భగీరథుడిగా చరిత్రలో నిలిచిపోయారు.
- గోదావరి –పెన్నా సంగమాన్ని అయిదు దశల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక రచించింది.

**సి) గుంతలమయమైన రోడ్లు:-**

- గుంతల్లేని రోడ్లు కనపడాలి (మే 10, 2022 పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సమీక్షలో జగన్ రెడ్డి)
- జులై 15 నాటికి రోడ్లపై గోతులు ఉండవు
- జులై 20 నుంచి ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయాలి. (21.06.2022 మున్సిపల్ అధికారుల సమీక్షలో జగన్ రెడ్డి)
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 40 నెలల పాలనలో రోడ్లు బాగుచేస్తామని చెప్పడం తప్పా చేసింది ఏమీలేదు.
- రోడ్ల అభివృద్ధి కోసమంటూ పెట్రోల్, డీజిల్ ల్లో వేసిన సెస్ ను దారిమళ్లించారు.
- తెలుగుదేశం ప్రభుత్వంలో పీఎమ్ జీఎస్ వై, ఎన్ ఆర్ఈజీఎస్, ఆర్ అండ్ బీ మరియు వివిధ బ్యాంకుల నిధులతో దాదాపు 27వేల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. 40 నెలల్లో 4 కి.మీ. కూడా రహదారులు నిర్మించలేదు.
- ప్రభుత్వం టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నారు. పాత బిల్లులు చెల్లించడానికే దిక్కు లేదు గాని ప్రస్తుత పనులకు బిల్లులు చెల్లిస్తుందా అన్న అనుమానం సర్వత్రా వ్యక్తమవుతుంది.
- టీడీపీ పూర్తి చేసిన దుర్గమ్మ ఫ్లైఓవర్ పనులు పూర్తవ్వగానే ప్రారంభించి ఆ పనిని తాము పూర్తిచేసినట్లు జగన్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు.బెంజి సర్కిల్ రెండో ఫ్లైఓవర్ ప్రతిపాదనలు టీడీపీ ప్రభుత్వమే చేపట్టి సాధించింది.

**డి) పరిశ్రమలు - పారిశ్రామికవాడలపై నిర్బంధాలు - పొరుగు రాష్ట్రాలకు పెట్టుబడులు:-**

- చంద్రబాబు గారి హయాంలో 39,450 పరిశ్రమలు ఏర్పాటు చేసి 5,13,351 మందికి ఉద్యోగాలు కల్పించారని అసెంబ్లీలో వైసీపీ మంత్రి చెప్పారు.

- అవే కాకుండా ఐటీలో రూ.1027.86 వెయ్యి కోట్ల పెట్టుబడులతో 175 కంపెనీల ద్వారా 30,428 మందికి ఉద్యోగాలు ఇచ్చారని వైసీపీ ప్రభుత్వం చెప్పింది.
- గత మూడున్నరేళ్లుగా పారిశ్రామికాభివృద్ధి రివర్స్ గేరులో వెనక్కి పోతుంది. వైసీపీ నాయకుల బెదిరింపులకు భయపడి దాదాపు రూ. 17లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడేశారు.
- కియా అనుబంధ పరిశ్రమలు (17), అదానీ డాటా సెంటర్, ఆసియన్ పల్ప్ అండ్ పేపర్ మిల్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, సింగపూర్ స్టార్టప్ సంస్థలు వంటి దిగ్గజ కంపెనీలు తరలిపోయాయి.
- రాష్ట్రంలో గత మూడున్నరేళ్లుగా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక 300మంది నిరుద్యోగులు, 66మంది భవన నిర్మాణ కార్మికుల ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

## ఈ) సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్ళింపు:-

బీసీ........................రూ. 34వేల కోట్లు

ఎస్సీ.......................రూ. 8,548 కోట్లు

ఎస్టీ.......................రూ. 1,054 కోట్లు

మైనార్టీ....................రూ. 1,983 కోట్లు

**మొత్తం.................... రూ. 45,585 కోట్లు**

- టీడీపీ హయాంలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా లక్షలాది మంది లబ్ది పొందారు. స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపారస్తులుగా ఎదిగారు.
- కేంద్రప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ కింద పంపుతున్న నిధులను జగన్ రెడ్డి దారి మళ్లింపు చేస్తున్నారు.
- ఇదే విషయంపై రివ్యూ చేసిన నేషనల్ ఎస్సీ కమీషన్ మెంబర్ కె.రాములు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేంద్రం కేటాయిస్తున్న నిధుల డైవర్ట్ అవుతున్నాయని చెప్పారు.

## నిధుల మళ్లింపుపై వైసీపీ చిల్లర రాజకీయాలు

- బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఉన్నత స్థితికి చేర్చేందుకు టీడీపీ పాటు పడితే.. జగన్ రెడ్డి చిల్లర వేసి బడుగు బలహీన వర్గాలను బిచ్చగాళ్లను చేస్తున్నది.

- కార్పొరేషన్లకు ఛైర్మన్ లను నియమించారే గాని వాటిలో స్వయం ఉపాధి పథకాలకు నిధులు ఇవ్వలేదు.
- పైగా.. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సహా ఇతర బలహీన వర్గాల్లోని యువత స్వయం ఉపాధి కోసం రుణాలు, యంత్ర పరికరాలు, కార్లు, ఇతర ఆదాయ మార్గాలను సృష్టించి సొంత కాళ్లపై నిలబడేలా చేయడం జరిగింది.
- కానీ.. నేడు ఆయా పథకాలన్నింటినీ రద్దు చేసి కూడా ఉద్ధరించామని ప్రచారం చేసుకుంటున్నారు. కొద్ది మందికి పదవులిచ్చి మభ్యపెడుతూ ఆ సామాజిక వర్గ ప్రజల్ని లూటీ చేస్తున్నారు.

## ఎఫ్) జాబ్‌లెస్ క్యాలెండర్:-

- ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కేవలం 10,143 ఉద్యోగాలతో ఫేక్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారు.
- జగన్ రెడ్డికి అప్పులు తేవటం, అందినకాడికి దోచుకోవటం మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించటంపై లేదు.
- టీడీపీ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరిగితే, వైసీపీ పాలనలో మాత్రం నిరుద్యోగం, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.
- భారత నైపుణ్యాల నివేదిక 2022 ప్రకారం ఉపాధి కల్పనలో ఏపీ పరిస్థితి దారుణంగా దిగజారింది. అత్యదిక ఉద్యోగావకాశాలు కలిగిన రాష్ట్రాల జాబితాలో ఏపీ 2018లో 1 వ స్థానంలో ఉంటే.. 2022 నాటికి 7వ స్థానానికి చేరింది.
- ఉద్యోగాలు సాధించే ప్రతిభ (ఎంప్లాయిబుల్ టాలెంట్) కల్గిన అభ్యర్థులను అందించే మొదటి 3 రాష్ట్రాల జాబితాలో అసలు ఏపీకి చోటు దక్కలేదు.
- టీడీపీ 5 ఏళ్ల పాలనలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలు కల్పించింది. కానీ ప్రతి ఏటా డీఎస్సీ జరుపుతామని చెప్పిన జగన్ - మూడున్నరేళ్లైనా కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు.
- ప్రత్యేక హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదా వచ్చాక కేసుల మాఫీ కోసం ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు.

## జి) స్కూళ్ల విలీనం - విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం:-

- కిలో మీటర్ కు ఒక పాఠశాలను ఏర్పరిచి, విద్యను అన్నివర్గాలకు టీడీపీ చేరువ చేస్తే జగన్మోహన్ రెడ్డి నూతన విద్యా విధానం పేరుతో, స్కూళ్ల విలీనం చేస్తూ విద్యావ్యవస్థ

నిర్వీర్యం చేస్తున్నారు.

- ప్రస్తుతం ఉన్న 42,000 పాఠశాలలను 11,000కు తగ్గించేందుకు ప్రణాళిక.
- ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను కిలోమీటరు దూరంలోని ప్రాథమికోన్నత, ఉన్నత బడుల్లో విలీనం చేసి 9వేలకు పైగా పాఠశాలలను మూసివేశారు.
- దాదాపు 3.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు మారారు.

## హెచ్) విద్యా వ్యవస్థ నిర్వీర్యం

- నీతిఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో టీడీపీ పాలనలో రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే దానిని 19వ స్థానానికి జగన్ రెడ్డి దిగజార్చారు.
- అమ్మ ఒడిని నాన్న బుడ్డిగా మార్చారు. 84 లక్షల మంది విద్యార్థులకు గాను 44 లక్షల మందికి కుదించారు. రూ.15వేల నుంచి రూ.13వేలకు తగ్గించారు.
- ఎయిడెడ్ విద్యా వ్యవస్థ, విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు, విద్యా దీవెనను దగా దీవెనగా మార్చారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను నిర్వీర్యం చేశారు. యూనివర్సిటీల్ని వైకాపా నిలయాలుగా మార్చి విద్యా ప్రమాణాలు దిగజార్చారు.
- టీడీపీ హయాంలో 9 మందిని యూనివర్సిటీ వీసీలుగా పదోన్నతులిస్తే జగన్ రెడ్డి మాత్రం ఒకే వర్గానికి పదవులు కట్టబెట్టారు.

## ఐ) అంపశయ్యపై ప్రజారోగ్యం:-

- ఆరోగ్యరంగం పనితీరులో 2వ స్థానం నుంచి 4వ స్థానానికి, పనితీరు పెరుగుదలలో 2వ స్థానం నుంచి 10వ స్థానానికి రాష్ట్రాన్ని దిగజార్చారు.
- 2019 నాటికి ఒక వ్యక్తి ఆరోగ్యంపై చేసే ఖర్చు సగటున రూ. 950కి తగ్గించగా వైసీపీ మూడేళ్ల పాలనలో ఆ ఖర్చు రూ.4000కు పెరిగింది.
- టీడీపీ హయాంలో పేదల కోసం అమలు చేసిన 33 పథకాలను జగన్ రెడ్డి కక్షపూరితంగా కోమాలోకి నెట్టేశాడు. టీడీపీ ప్రభుత్వం సీఎంఆర్ ఎఫ్ కింద పేదల వైద్యానికి రూ. 1523 కోట్లు వెచ్చించగా జగన్ రెడ్డి చేసింది కేవలం రూ. 429 కోట్లు మాత్రమే.
- వైద్యం ఖర్చు రూ. 1000 దాటితే ఆరోగ్య శ్రీ వర్తింపచేస్తామని మాటలకే పరిమితమయ్యారు. నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ. 400 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు.
- కొవిడ్ మరణాలపై తప్పుడు లెక్కలు చెప్పి వందల కోట్లు స్వాహా . కరోనా మృతుల

కుటుంబాలకు చెల్లించాల్సిన రూ. 1100 కోట్ల నిధులను పీడీ ఖాతాలకు మళ్లించారు. సుప్రీంకోర్టు చివాట్లు పెట్టినా తిరిగి జమ చేయలేదు.

- కొవిడ్ కిట్స్ సరఫరాదారులకు రూ. 300 కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలో రూ. 70 కోట్లు బొక్కేశారు. వైద్య పరికరాలు సరఫరాకు సంబంధించిన బిల్లులు జగన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఏఐఎంఈడీ ఏకంగా ఏపీకి రెడ్ నోటీస్ ఇవ్వడం సిగ్గుచేటు.
- 16 మెడికల్ కాలేజీలు, 16 మెడికల్ హబ్ లు ఏర్పాటు చేస్తామంటూ మూడేళ్లుగా అబద్ధాలు చెబుతున్నారు. నిర్మాణంలో ఉన్నవి మూడు మాత్రమే. కొత్తగా ఫ్యామిలీ డాక్టర్ అంటూ హడావుడి చేసి చివరకు నిధుల్లేక తోకముడిచారు.
- ప్రభుత్వాసుపత్రులైతే నరక కూపాలను తలపిస్తున్నాయి. జ్వరం బిళ్లలు మొదలు బీపీ, షుగర్ మాత్రలు, సర్జరీలకు వాడే గ్లౌజులు, దారాల వరకూ రోగులే తెచ్చుకోవాల్సిన దుస్థితి. PHC ల్లో అభివృద్ధి పనులకు బడ్జెట్ లో రూ. 2,000 కోట్లు కేటాయించి రూ. 23 కోట్లే ఖర్చు చేశారు.
- అంబులెన్స్ లు అక్కరకు రాని చుట్టాలయ్యాయి. ప్రైవేట్ అంబులెన్స్ ల దందాతో మృతదేహాలను మోటర్ సైకిళ్లపై తీసుకెళ్లే దుస్థితి ఏర్పడింది.

**ఐ) వరద సహాయంలో వైఫల్యం - రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు - అందని గిట్టుబాటు ధరలు - రైతు రుణభారంలో ఏపీ నంబర్ 1:-**

- భారీ వర్షాలకు నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగింది.
- 2022 జులైలో గోదావరి వరదలపై CWC హెచ్చరించినా ముందస్తు చర్యలు తీసుకోలేదు. కనీసం వరద ప్రభావం పై ప్రజలను అలెర్ట్ చెయ్యడం, తరలించడం కూడా చెయ్యలేదు.
- రూ. 1,100 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులను జగన్ రెడ్డి దారిమళ్లించారు.

**అరకొరగా పరిహారం**

- బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, కందిపప్పు, బంగాళ దుంపలు, పామాయిల్, ఉల్లిపాయలు కేజీ చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు.
- పొరుగున తెలంగాణలో నష్టపోయిన కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున పరిహారం ఇచ్చారు. రాష్ట్రంలో మాత్రం వెయ్యి, రెండువేల రూపాయలతోనే సరిపెట్టారు.
- టీడీపీ ప్రభుత్వ హయాంలో తుఫాను బాధితులకు 50 కేజీల బియ్యం, అరకేజీ పంచదార,

కేజీ చొప్పున కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు పంపిణీ చేయడం జరిగింది.

- ఎవరైనా మరణిస్తే బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం అందజేశాం.
- 2014 హుద్ హుద్, తిత్లీ సమయంలో జీవో నెం.9,13 ద్వారా నాడు పరిహారం పెంచి సకాలంలో ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు పెరిగిన ఖర్చులు, పెరిగిన పెట్టుబడులు, నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మరింత సాయం చెయ్యాల్సి ఉన్నా పట్టించుకోలేదు.

## రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు- అందని గిట్టుబాటు ధరలు- రైతు రుణభారంలో ఏపీ నెం.1

- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసా, పంట నష్టపరిహారం, సున్నావడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందారు. ఇప్పటికీ ధాన్యం బకాయిలు ఉన్నాయి. ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయారు.
- మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు.
- డ్రిప్ ఇరిగేషన్, రాయితీపై అందించే సూక్ష్మపోషకాలు పంపిణీని నిలిపివేశారు.
- జగన్ రెడ్డి పాలనలో ఎక్కువ రైతు కుటుంబాలపై అప్పులున్న రాష్ట్రాల్లో ఏపీకి ప్రథమ స్థానంలో ఉంది.
- దేశవ్యాప్తంగా రైతుల అప్పు సగటున రూ.74,121గా ఉండగా..ఆంధ్రప్రదేశ్ లో సగటున రూ.2,45,554గా ఉంది
- జగన్ రెడ్డి రైతు వ్యతిరేక చర్యల కారణంగా ఏపీలో అన్నదాతలు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు 19.79 శాతం పెరిగి దేశంలోనే ఏపీ మూడో స్థానంలో నిలిచిందని 28-02-22 తేదీన విడుదల చేసిన నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక స్పష్టం చేసింది.
- నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం 2019, 2020 వరుసగా రెండు ఏడాదుల్లో దేశంలోనే అత్యధికంగా రైతులు, వ్యవసాయ కూలీలు బలవన్మరణాలకు పాల్పడ్డ రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర, కర్ణాటక తర్వాత ఏపీ 3 వ స్థానంలో నిలిచింది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ 2వ స్థానంలో నిలిచింది.


  2014కి ముందు అప్పు - రూ. 1,42,971 కోట్లు

  2014-19 - చంద్రబాబు గారు 5 ఏళ్లల్లో చేసిన అప్పు - రూ. 1,63,981 కోట్లు

  2019 నుంచి - జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో చేసిన అప్పు - రూ. 4,39,204 కోట్లు

# 12. బెస్ట్ ప్రాక్టీసెస్

1. నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున 4.00 గంటలకు నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు గారు, ఆయన కుమారుడు రాజేష్ గారిని సీఐడీ అధికారులు అరెస్ట్ చేసి తీసుకువెళ్ళడంతో వెంటనే ఆర్టీఎస్ గ్రూపుల ద్వారా నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఆందోళనలు చేయడం ద్వారా ప్రభుత్వ దుర్మార్గాన్ని అడ్డుకున్నారు. ఈ ఆందోళనలలో 21 వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే లీగల్ టీం వ్యూహాత్మకంగా వ్యవహరించి వెంటనే బెయిల్ తీసుకురాగలిగారు.
2. 14-11-2022 తేదీన ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉండి నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో ఆక్వా రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతు సమస్యలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమానికి జోన్-2 పరిధిలోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, రైతు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.
3. విజయవాడ, కర్నూల్ పార్లమెంట్‌లలో అధ్యక్షులు వారు పాల్గొన్న “బాదుడే-బాదుడు” రోడ్ షో లకు విశేష స్పందన లభించింది. పార్టీ శ్రేణులు, మహిళలు, యువత రోడ్డుకు ఇరువైపులా బారులు తీరి ఆసక్తిగా ఎదురు చూడడం, జనంతో రహదారులు నిండిపోవడంతో పార్టీ శ్రేణులలో పునరుత్తేజం వచ్చింది. బహిరంగ సభలను విజయవంతం చేయడానికి ఆయా జిల్లాల నాయకులు ముందుగానే గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు మండలానికి ఒక రాష్ట్ర స్థాయి పరిశీలకుడిని నియమించడంతో బాదుడే-బాదుడు రోడ్ షో కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి.




సభ్యత్వ నమోదు కోసం
వాట్సప్ లింక్
https://qr1.be/QKDV

తెలుగుదేశం
పార్టీ

సభ్యత్వ నమోదు కోసం
టెలిగ్రామ్ లింక్
https://qr1.be/LRXZ

తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష ప్రసారాల కోసం
https://www.youtube.com/c/TeluguDesamPartyOfficial

తెలుగుదేశం పార్టీ వాయిస్ : **చైతన్యరథం** e-paper - DAILY

**తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!!**

**చంద్రన్న రావాలి... రాష్ట్రం బాగుపడాలి**

/TDP.Official /NCBN